



# విజయభాను


40 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు



విశాఖపట్నం, శుక్రవారం 11-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 201 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## విశాఖ ఆరిలోవలో అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి

**ఈ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్లోనే మొట్టమొదటి మరియు ఏకైక ట్రూబీమ్ ఎస్టీఎక్స్ (TRUEBEAM STx) టెక్నాలజీని కలిగివుంది.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత అధునాతనమైన క్యాన్సర్ కేర్ సెంటర్లలో ఒకటైన ఈ సెంటర్ అత్యాధునిక సాంకేతికత మరియు అత్యంత అనుభవజ్ఞులైన మల్టీ-డిసిప్లినరీ ఆంకాలజిస్ట్ టీమ్‌ను కలిగివుంది**





విశాఖపట్నం (**విజయభాను న్యూస్**) :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నంలో అపోలో క్యాన్సర్ సెంటర్ (ఏసిసి)ను ప్రారంభించారు. నానాటికీ పెరుగుతున్న క్యాన్సర్ కేసులకు చికిత్స అందించాల్సిన అవసరం ఉన్నందున, విశాఖపట్నంలోని అపోలో హాస్పిటల్స్ తన ప్రాంగణంలోనే 54,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునికమైన ఈ క్యాన్సర్ కేంద్రాన్ని నిర్మించింది. ఇది ట్రూ బీమ్ ఎస్టీఎక్స్ (TRUEBEAM STx) టెక్నాలజీ కలిగిన ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి మరియు ఏకైక క్యాన్సర్ కేంద్రం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, విడదల రజిని విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్, ఛైర్మన్, డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, మరియు అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్పర్సన్, డాక్టర్ ప్రీతారెడ్డిల సమక్షంలో అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించారు.

ఈ కేంద్రం ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి మరియు ఏకైక అత్యాధునికమైన లీనియర్ యాక్సిలరేటర్ (ట్రూ బీమ్ ఎస్‌టీ ఎక్స్) సాంకేతికతను మరియు అంతర్జాతీయంగా గుర్తింపు పొందినటువంటి అన్ని స్పెషాలిటీలకు చెందిన ఆంకాలజిస్టును కలిగివుంది. అత్యంత అధునాతనమైన లీనియర్ యాక్సిలరేటర్ రేడియేషన్ మేషిన్ అయిన ట్రూ బీమ్ ఎస్టీఎక్స్ రోగికి అత్యుత్తమైన ఫలితం కోసం అత్యంత ఖచ్చితమైన రేడియేషన్ థెరపీ చికిత్సను అందిస్తుంది. ఈ కేంద్రంలో అధునాతన హెచ్ఆర్ గామామెడ్ బ్రాచిథెరపీ కూడా అందుబాటులో ఉన్నది. ఈ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ తో పాటు దాని పొరుగు రాష్ట్రాలైన ఒడిషా, ఛత్తీస్గఢ్ మరియు పశ్చిమ బెంగాల్లోని కొన్ని ప్రాంతాల ప్రజలకు క్యాన్సర్కు ఒక ప్రధాన రిఫరల్ సెంటర్గా ఉన్నది. ఈ అపోలో క్యాన్సర్ సెంటర్ అసాధారణమైన క్లినికల్ ఫలితాలను అందించే ఆర్గాన్-స్పెసిఫిక్ క్యాన్సర్ మేనేజ్మెంట్ టీమ్లను కలిగి ఉంది.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, విశాఖపట్నంలో ఆసియాలోనే అత్యుత్తమమైన సమీకృత ఆరోగ్య సంరక్షణను తీసుకురావడంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రశంసిస్తూ, "మన దేశాన్ని క్యాన్సర్ క్రమేణా కబళిస్తూ, ప్రతిరోజూ వ్యాది గ్రస్తుల మరణాల రేటు పెరుగుతుండడంతో, సమస్యను అరికట్టడం మరియు అత్యుత్తమమైన పరిష్కా రాలతో చికిత్స అందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ విశాఖపట్నంను ప్రారంభించడం మరియు అంతర్జాతీయ స్థాయి సాంకేతికతను

తరువాయి 2లో..

## సీ హారియర్ మ్యూజియం ప్రారంభించిన ముఖ్యమంత్రి



విశాఖపట్నం (**విజయభాను న్యూస్**) : విశాఖపట్నం పర్యాటక అభివృద్ధిలో భాగంగా పదికోట్ల రూపాయల వ్యయంతో విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ అభివృద్ధి అథారిటీ వారు ఆర్.కె.బీచ్ వద్ద నిర్మించిన సీ హారియర్ టూరిజం ప్రోజెక్టును ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు. మ్యూజియం ప్రారంభించిన అనంతరం మ్యూజియంలో ఏర్పాటు చేసిన యుద్ధ విమానం, మరియు ఇతర ప్రదర్శన అంశాలు పరిశీలించారు. విమానం, నమూనాల గురించిన విశేషాలను నౌకాదళ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం మరియు టూరిజం కాంప్లెక్స్ మొదటి దశ అభివృద్ధిలో భాగంగా సీ హారియర్ మ్యూజియం పదికోట్ల రూపాయలతో అభివృద్ధి చేసారు. ఆర్.కె. బీచ్ లోగల ఇరవై రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణం గల మూడంతస్తుల భవనాన్ని ఆధునీకరించి మ్యూజియం ఏర్పాటుచేసారు. భారతీయ నౌకాదళం అందించిన సీ హారియర్(ఎస్.హెచ్.606) విమానాన్ని గోవా నుండి తీసుకువచ్చి ఇక్కడ ఏర్పాటు చేసారు. ఐ.ఎన్.ఎస్. హంస, గోవా కేంద్రంగా 1983 నుండి 2016 వరకు వివిధ ఆపరేషన్ లలో సేవలందించిన 47 అడుగుల పొడవు, 26 అడుగుల వెడల్పు, 15 అడుగుల ఎత్తుగల సేవల నుండి ఉపసంహరించిన సీ హారియర్ (ఎస్.హెచ్.606) విమానాన్ని ఇక్కడ సందర్శన నిమిత్తం ఏర్పాటుచేసారు. మరొక విమానానికి చెందిన విడిభాగాలను ప్రదర్శనలో ఉంచారు. సీ హారియర్ మ్యూజియంతో పాటు ఎం.వి.పి. కాలనీలో 1.18 ఎకరాల విస్తీర్ణంలో 25.50 కోట్ల రూపాయలు ఖర్చుతో జి.వి.ఎమ్.సి. నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం, మరియు

తరువాయి 4లో..



## 'థర్డ్ ఫ్రంట్‌కి ఛాన్సే లేదు.. మాది ఒంటరి పోరు'



ఢిల్లీ: బిజూ జనతా దళ్ పార్టీ చీఫ్, ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ విపక్షాలకు ఝలక్ ఇచ్చారు. 2024 ఎన్నికలకు విపక్షాలతో తన పార్టీ చేతులు కలపబోదని, ఒంటరిగానే ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్.. ఇవాళ సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పూరిలో ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి తాను ప్రధానిని

తరువాయి 2లో..

## పొత్తులు పెట్టుకుంటాం.. వైకాపా దాష్టీకాన్ని ఎదుర్కొంటాం

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



మంగళగిరి, (విజయభాను న్యూస్) : వచ్చే ఎన్నికల్లో కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పొత్తులతోనే చాలా పార్టీలు బలపడ్డాయన్నారు. వైకాపా అరాచకాలను ఎదుర్కొనేందుకు.. బలమున్న ప్రధాన పార్టీలు కలిసి నడవాలని భావిస్తున్నట్టు చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలను గౌరవిస్తాం.. కానీ, ఎన్నికల్లో ప్రభావితం చేసే పార్టీలను దృష్టిలో ఉంచుకునే పొత్తులపై మాట్లాడానని వెల్లడించారు. "భారాసగా మారిన తెరాస కూడా ఒకప్పుడు పొత్తులతోనే బలపడింది. ఇప్పుడు బలమున్న

తరువాయి 2లో..

## ప్రజాస్వామ్యం గెలిచింది..

### సుప్రీం తీర్పుపై 'ఆప్' హర్షం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ లో పాలనా సర్వీసులపై స్థానికంగా ఎన్నికైన ప్రభుత్వానికే అధికారాలు ఉంటాయంటూ సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పుపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొంటూ ట్వీట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు న్యాయం లభించిందని చెబుతూ.. సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తాజా నిర్ణయంతో దేశ రాజధాని అభివృద్ధి వేగం మరింత పుంజుకుంటుందన్నారు. మరోవైపు.. అధికారుల నియామకాలు, బదిలీల అధికారం ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వానికి దక్కిందని 'ఆప్' పేర్కొంది. కేంద్రం నియమించిన ఎల్జీ కి.. అధికారులపై ఎటువంటి నియంత్రణ ఉండదని 'సుప్రీం' తీర్పును ఉటంకించింది. తాజా తీర్పును ఆప్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా కీలకంగా అభివర్ణించారు. 'సత్యమేవ జయతే. ఢిల్లీ గెలిచింది. ఇక్కడి అధికారులు.. స్థానికంగా ఎన్నికైన ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలందించాలని..

తరువాయి 2లో..




# రహదారి భద్రతపై గీతం విద్యార్థుల ర్యాలీ




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** రహదారి భద్రతపై యువతలో విద్యార్థులలో అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీని గీతం మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారిలో యువత అధికంగా ఉంటుంన్నారని దానికి కారణం మితిమీరిన వేగం అన్నారు.రహదారి నిబంధనలు పాటించడంతో పాటు హెల్మెట్ ధారణ, ప్రయాణంలో సెల్‌ఫోన్ దూరంగా ఉంచడం వంటివి ప్రమాదాలును నివారిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు గీతం సెక్యూరిటీ విభాగం సిబ్బంది,అధికారులు ర్యాలీలో పాల్గొని రహదారి భద్రతపై నినాదాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, సెక్యూరిటీ అధికారి రామాంజనేయులు, గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థి ప్రతినిధులు శ్రీహిత్, శశి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై చార్జి షీట్

బిజెపి విశాఖ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర



కొత్తవలస (విజయభాను న్యూస్) : ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వంనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లో ఉందని బిజెపి విశాఖ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తెలిపారు. విజయనగరం జిల్లా కొత్తవలస బివికె స్కూల్ ప్రాంగణంలో బిజెపి ముఖ్య నాయకులు సమావేశం ఎస్.కోట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సిహెచ్ ఆర్కె ప్రసాద్ సూచన మేరకు కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర పాల్గొని బిజెపి పార్టీని బలోపేతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ సిహెచ్ ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి పాలనలో ఎవరైనా నష్టపోయినట్లైతే ఫిర్యాదు రూపంలో మాకు తెలియజేయండి అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ యాదవ్, చొక్కాకుల జగదీశ్వరి, ఎలమంచిలి ప్రసాద్, బొడ్డు సత్యనారాయణ, మహేష్, భాస్కర్, మాన్యం దేవుడు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏయుకు 11 నెలల రికార్డు సమయంలో హైడ్రోజన్ సెన్సార్ ఆవిష్కరణకు పేటెంట్



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఏయు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ పేటెంట్ల నియంత్రణ కర్త 2023 మే 9న యూనివర్సిటీల ఆవిష్కరణలలో ఒకదానికి హైడ్రోజన్ సెన్సార్ మరియు దాని తయారీ విధానంకి పేటెంట్ మంజూరు చేసిందని తెలిపారు.. ఆయన కంట్రోలర్‌కు చాలా కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా పట్టే ప్రామాణిక నాలుగు నుండి ఐదు సంవత్సరాల సమయానికి వ్యతిరేకంగా పదకొండు నెలల రికార్డు వ్యవధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పేటెంట్ మంజూరు చేసినందుకు. ప్రభుత్వం పేటెంట్ మంజూరు చేయాలంటే ప్రపంచ స్థాయిలో ఆవిష్కరణలు ఉండాలని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్శిటీకి పేటెంట్ మంజూరు చేయడం ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న ఉన్నత-నాణ్యత పరిశోధనలకు బలమైన సూచిక. హైడ్రోజన్ ఎకానమీ వృద్ధికి సిద్ధంగా ఉన్నందున మెటల్-రహిత హైడ్రోజన్ సెన్సార్ హైడ్రోకార్బన్ మరియు ఇతర ప్రాసెసింగ్ పరిశ్రమలలో దాని అప్లికేషన్‌ను కనుగొంటుందని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీకి పేటెంట్లు తెచ్చినందుకు DPIIT-IPR చైర్ మరియు సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తంను వైస్-ఛాన్సలర్ అభినందించారు.పరిశోధనకు కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కలిదిండి సురేష్ బాబు మరియు ప్రొఫెసర్ కె. బసవయ్య నాయకత్వం వహించారు మరియు పరిశోధనా బృందంలో పాల్గొన్న ఇతరలు తోకల నాని మరియు వల్లే కృష్ణ వేణి ఉన్నారు. మెటల్ ఫ్రీ హైడ్రోజన్ సెన్సార్ అభివృద్ధికి పరిశోధన ప్రాజెక్ట్ సైన్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ప్రభుత్వం నిధులు సమకూర్చింది. భారతదేశం యొక్క. పేటెంట్ దాఖలు మరియు ప్రాసిక్యూషన్ నవల పేటెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిగింది. లిమిటెడ్ విశాఖపట్నం. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి ప్రొఫెసర్ కె శ్రీనివాసరావు ప్రిన్సిపల్

కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ కృషిని అభినందించారు, వారి ఉన్నత నాణ్యత పరిశోధన మరియు పరిశోధన ఫలితాల కోసం పేటెంట్ పొందినందుకు పరిశోధన బృందానికి పేటెంట్ సర్టిఫికేట్‌ను అందజేశారు. యూనివర్సిటీలోని ఇతర పరిశోధకులకు స్ఫూర్తినిస్తుంది.

# శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు స్వర్ణపుష్పార్చన



సింహాచలం, **(విజయభాను న్యూస్) :** సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు. 108 బంగారు సంపెంగలతో స్వర్ణపుష్పార్చన, ప్రతి గురువారం, ఆదివారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన భక్తులు ప్రతీ వారం పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ చేయించుకుంటున్నారు.



సింహాచలం సీఎం విశాఖ రాక ను పురస్కరించుకొని గత కొద్దిరోజులుగా క్యాబ్ డ్రైవర్స్ తమకు 18,500 జీతాలు చేయాలని కోరుతూ నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసినదే. గురువారం సీఎం రాకను పురస్కరించుకున్న వారు సీఎం అప్పాయింట్మెంట్ కోసం ప్రయత్నించగా అపాయింట్మెంట్ ఇవ్వకుండా వారు ఏ విధమైన ఆటకు కనిపించకుండా ముందస్తుగా సిఐటియు జీవీఎంసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముద్దాడ వరప్రసాద్ను గురువారం ఉదయం నుంచి ఇంటి నుంచి బయటకు రాకుండా హౌస్ అరెస్ట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## పొత్తులు పెట్టుకుంటాం.. వైకాపా దాష్టీకాన్ని ఎదుర్కొంటాం

భాజపా కూడా పొత్తులు పెట్టుకుంది. పొత్తులతో చాలా పార్టీలు బలపడ్డాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అన్నది కూడా వైకాపాను ఉద్దేశించే. 2014లో కూడా లోతైన అధ్యయనం చేసిన తర్వాతే భాజపా, తెదేపాతో పొత్తు పెట్టుకున్నాం. పొత్తులపై చాలా క్లియర్‌గా ఉన్నాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తుల గురించి మాట్లాడుతున్నా. వైకాపా వ్యతిరేక ఓటును చీలనివ్వం. అవసరమైనప్పుడు కచ్చితంగా పొత్తులు పెట్టుకుంటాం. గతంతో పోలిస్తే జనసేన బలం బాగా పెరిగింది. కర్ణాటకలో కుమారస్వామి 30 సీట్లతో సీఎం అయ్యారు. నేను సీఎం అభ్యర్థిని అయితేనే పొత్తు పెట్టుకోవాలని చెబుతున్నారు. 2019లో ప్రజలు 40 స్థానాలు ఇచ్చి ఉంటే.. నేను కూడా డిమాండ్ చేసే వాడిని. ముందస్తు ఎన్నికలు వస్తే.. జూన్ నుంచి క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభిస్తాం. బలంగా ఉన్న పార్టీలన్నీ కలిసి వస్తే సంతోషమే. వైకాపా దాష్టీకాన్ని బలంగా ఎదుర్కొంటాం" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

సీఎం కావాలనుకుంటే అయిపోరు..

"నేను సంపూర్ణమైన రైతును కాదు. కానీ, కష్టాల్లో ఉన్న రైతుల బాధ అర్థం చేసుకునే మానవతా వాదిని. అన్నీ తెలుసంటున్న వైకాపా మంత్రులు, ముఖ్యమంత్రి రైతులకు ఏం చేశారు? వామపక్షాలతో కలిసే పోరాటం చేయాలని నాకుంది. కానీ, ఎవరి సిద్ధాంతాలు వారికి ఉంటాయి. వైకాపాకి వ్యతిరేకంగా ఎన్నికల్లో ప్రభావితం చేసే పార్టీలు కలవాలని కోరుకుంటున్నాం. కనీసం 30..40 స్థానాలుంటేనే సీఎం అభ్యర్థిగా ఉంటామని అనగలం. మాది ఒక కులం కోసం పనిచేసే పార్టీ కాదు. ఒక కులం కోసమే పనిచేస్తే అది రాజకీయం కాదు. మా బలం మీదే ఆధారపడి స్థానాల సర్దుబాటు ఉంటుంది. కొన్ని జిల్లాల్లో మా బలం ఎక్కువ.. కొన్ని జిల్లాల్లో తక్కువ. జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో కచ్చితంగా పోటీ చేస్తుంది. సీఎం కావాలనుకుంటే అయిపోరు. నన్ను సీఎంని చేయాలని తెదేపానో. భాజపానో అడగను. నా సత్తా ఏంటో చూపించి అడుగుతా. గత ఎన్నికల్లో మేం 137 స్థానాల్లో పోటీ చేస్తే 7 శాతం ఓట్లు వచ్చాయి. కొన్ని చోట్ల జనసేనకు 20-30శాతం ఓట్లు వచ్చాయి" అని పవన్ వివరించారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది..

పాలనను స్తంభింపజేసేందుకు కేంద్రం నియమించిన, ప్రజలు ఎన్నుకోని వ్యక్తుల (ఎల్‌జీ) ద్వారా కాదన్న కఠిన సందేశాన్ని తాజా తీర్పు పంపుతోంది' అని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీం కోర్టు.. తమ ప్రభుత్వానికి దాని హక్కును కట్టబెట్టిందని ఆప్ సీనియర్ నేత, మంత్రి అతిశీ వ్యాఖ్యానించారు. 'సీఎం కేజ్రీవాల్ దిల్లీ ప్రజల కోసం ఎనిమిదేళ్లు న్యాయ పోరాటం చేశారు. ఈరోజు ప్రజలు గెలిచారు' అని మరో మంత్రి సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా.. దిల్లీలో పాలనా సర్వీసులపై నియంత్రణ అధికారం ఎవరికి ఉండాలనే వివాదంపై సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ప్రభుత్వాధికారులపై ఎన్నికైన ప్రభుత్వానికే సర్వాధికారాలు ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ మేరకు ఐదుగురు సభ్యుల ధర్మాసనం గురువారం ఏకగ్రీవ తీర్పు వెలువరించింది. ఎన్నికైన ప్రభుత్వ నిర్ణయాలకు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ) కట్టుబడి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. శాంతిభద్రతలు మినహా మిగతా అన్ని అంశాలపై దిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉండాలని తెలిపింది. దీంతో అరవింద్ కేజ్రీవాల్ సర్కారుకు అను సుప్రీంకోర్టు భారీ విజయం దక్కినట్లయ్యింది.

**'థర్డ్ ఫ్రంట్‌కి ఛాన్సే లేదు.. మాది ఒంటరి పోరు'**

కలిశానని, అందుకు ప్రధాని కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారనే విషయాన్ని ఆయన మీడియాకు తెలిపారు. అయితే.. ఎన్నికలకు ఒంటరిగా వెళ్లబోతున్నారా? అని మీడియా ప్రశ్నించగా ఆయన స్పందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం బీజేడీ విపక్షాలతో కలవదు. మా పార్టీ ఎప్పుడూ ప్రణాళిక బద్ధంగానే ముందుకు సాగుతుంది అని తెలిపారు. అలాగే.. తన ఢిల్లీ పర్యటనలో ఏ రాజకీయ పార్టీతోనూ భేటీ కాబోనని వెల్లడించారాయన. తనకు తెలిసినంత వరకు థర్డ్ ఫ్రంట్ అవకాశమే లేదని పేర్కొన్నారాయన. ఇదిలా ఉంటే.. రెండు రోజుల కిందట బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, పట్నాయక్‌తో భేటీ అయ్యారు. దీంతో పొత్తులపై భేటీ అనే ప్రచారం జరగ్గా.. పట్నాయక్ దానిని ఖండించారు. తదనంతరం ఇవాళ ఢిల్లీకి వెళ్లిన ఒడిషా సీఎం.. పలు పార్టీల నేతలతో భేటీ అవుతారనే ఊహాగానాలు తెర మీదకు వచ్చాయి. అయితే ఆ అంచనాలను పటాపంచల్ చేస్తూ అసలు విపక్షాలతో చేతులు కలపబోనని, థర్డ్ ఫ్రంట్‌కు ఆస్కారం ఉండబోదంటూ నవీన్ పట్నాయక్ వ్యాఖ్యానించడం గమనార్హం. మరోవైపు మూడో కూటమి కోసం బీహార్ సీఎం నితీశ్ కుమార్ విపరీతమైన ప్రయత్నాల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విపక్షాల నేతలను కలుస్తూ వస్తున్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ భేటీ కావడం, మరోవైపు ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్.. ఇలా వరుసగా నేతల భేటీ నేపథ్యంలో విపక్షాల ఆధ్వర్యంలో మూడో కూటమికి ఆస్కారం ఉందన్న చర్చ తెర మీదకు వచ్చింది.

# విశాఖ ఆరిలోవలో అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి




మరియు మౌలిక సదుపాయాలను ఆంధ్రప్రదేశ్కు తీసుకురావడానికి అపోలో చేసిన కృషిని, విశాఖపట్నంను ఒక నాణ్యమైన క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా మార్చడంలో వారి మద్దతు మరియు వారి విధానాన్ని నేను అభినందిస్తున్నాను" అని అన్నారు.అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్, చైర్మన్, డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. "భారతదేశ ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడమే అపోలో హాస్పిటల్స్ లక్ష్యం మరియు దీనిని సాధించేందుకు తాజా సాంకేతికత మరియు మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి మరియు ఏకైక ట్రూ బీమ్ ఎస్టీఎక్స్ (TRUEBEAM STx) సాంకేతికతతో విశాఖపట్నం, అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించడం మా నిబద్ధతకు ఒక నిదర్శనం. అందుబాటులో ఉన్న అత్యంత అధునాతనమైన చికిత్సా ఎంపికల అందుబాటుకు ప్రతి ఒక్క క్యాన్సర్ రోగికి కూడా అర్హత ఉందని మేము బలంగా విశ్వసిస్తున్నాము మరియు మా రోగులకు ఈ అత్యాధునికమైన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మేము గర్విస్తున్నాము. ఈ సెంటర్ ప్రారంభం అనేది క్యాన్సర్ ఇకపై ప్రాణాంతకమైన వ్యాధి కాదని, అది కూడా ఒక నిర్వహించదగిన పరిస్థితే అనే మా భవిష్యత్తు దార్శనీకతకు అనుగుణంగా ఉంటుంది. పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు మా రోగులకు సాధ్యమైనంత అత్యుత్తమమైన సంరక్షణ అందించేందుకు పెట్టుబడి పెట్టడం ద్వారా మేము ఈ లక్ష్యం కోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాము." అని అన్నారు.అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్పర్సన్, ప్రీతారెడ్డి మాట్లాడుతూ... "అత్యుత్తమ-తరగతికి చెందిన అధునాతనమైన క్యాన్సర్ సంరక్షణను అందించడంపై మా దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ, విశాఖపట్నంలోని అపోలో క్యాన్సర్ సెంటర్లో ఆంకాలజిస్ట్ టీమ్ మరియు ఆంధ్రప్రదేశ్లోని మొట్టమొదటి ట్రూ బీమ్ ఎస్టీఎక్స్ (TRUEBEAM STx) రేడియోథెరపీ సిస్టమ్తో సహా అత్యాధునిక వైద్య సాంకేతికతలను ఈ సెంటర్ కలిగి ఉంది, ఈ ప్రాంతంలో రోగుల సంరక్షణలో ఒక కొత్త బెంచ్మార్క్ను సెట్ చేయాలనే పట్టుదలతో ఈ సెంటర్ వున్నది.' అన్నారు.

**అపోలో క్యాన్సర్ సెంటర్స్ గురించి -** www.apollocancercentres.com**ది క్యాన్సర్ కేర్ లెగసీ :** 29 సంవత్సరాలకు పైగా జీవితాల్లోకి ఆశను శ్వాసిస్తున్నది నేడు క్యాన్సర్ కేర్ అంటే మొత్తం సమగ్ర సంరక్షణ, ఇందుకు క్యాన్సర్ నిపుణుల నుండి నిబద్ధత, నైపుణ్యం మరియు తిరుగులేని స్ఫూర్తి అవసరం. అపోలో క్యాన్సర్ సెంటర్స్ భారతదేశ వ్యాప్తంగా 18 క్యాన్సర్ సెంటర్స్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, 325 మందికి పైగా అత్యంత నిపుణులైన ఆంకాలజిస్టులు హై-ఎండ్ ప్రెసిషన్ ఆంకాలజీ థెరపీ డెలివరీని పర్యవేక్షిస్తుంటారు.

మా ఆంకాలజిస్టులు సమర్థ క్యాన్సర్ మేనేజ్మెంట్ టీమ్ల క్రింద ఆర్గాన్-బేస్డ్ ప్రాక్టీస్ ను అనుసరించి ప్రపంచ స్థాయి క్యాన్సర్ సంరక్షణను అందిస్తారు. అంతర్జాతీయ స్థాయి క్లినికల్ ఫలితాలను స్థిరంగా అందించిన పరిస్థితి రోగికి ఆదర్శప్రాయమైన చికిత్సను అందించడంలో ఇది మాకు సహాయ పడుతుంది.

నేడు, అపోలో క్యాన్సర్ సెంటర్లలో క్యాన్సర్ చికిత్స కోసం 147 దేశాల నుండి ప్రజలు భారతదేశానికి వస్తున్నారు.

దక్షిణాసియా & మిడిల్ ఈస్ట్లోని మొట్టమొదటి మరియు ఏకైక పెన్సిల్ బీమ్ ప్రోటాన్ థెరపీ సెంటర్తో, అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యాన్సర్‌పై పోరాటాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన అత్యాధునిక సదుపాయాలన్నింటినీ కలిగివున్నాయి.

# ఆగిన ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం బూదరాళ్ల పరిసర ప్రాంతంలో గత మూడు సంవత్సరాల క్రితం ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణానికి అధికారులు హడావడి చేసి పనులు ప్రారంభించారు. దీంతో పరిసర ప్రాంతాలకు చెందిన వినియోగదారులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ ప్రాంతంలో యువకులు విద్యావంతులు కావడంతో ఇంటర్ నెట్ వినియోగానికి అవ కాశం వచ్చిందని ఆశపడినప్పటికీ టవర్ నిర్మాణం మొదట దశలో ఆగిపోవడంతో నిరాశగా మిగిలింది. ఎందుకు టవర్ నిర్మాణం ఆగింది అనే విషయం నేటికి తెలియ రాలేదు. ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేయ డానికి నెట్ చాలా అవసరం అయనా సంబంధించిన సిబ్బంది సిగ్నల్ కోసం మరో ప్రాంతానికి వెల్లాస్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా టవర్ అధికారులు స్పందించి ఆగిన ఎయిర్ టెల్ టవర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ ని ఆవిష్కరించిన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ఆవిష్కరించిన ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు మరియు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు , ఈ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచులు ఈనెల 19 తారీకు నుంచి 23 వరకు జరుగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

ఉత్తర నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చిక్కాల విజయబాబు, మరియు టిడిపి నాయకులు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి డాక్టర్ కందుల ఆర్థిక సహాయం



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** స్థానిక 32వ వార్డులో మృతి చెందిన నిరుపేదరాలు లక్ష్మి కుటుంబానికి దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అండగా నిలిచారు. కుటుంబ సభ్యులను కలిసి వారికి ఆర్థిక సహాయం చేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి వారికి సహాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తన సహాయం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే నిర్వహిస్తున్న పవనన్న ప్రజాబాట కార్య క్రమంలో భాగంగా ఎంతోమంది పేదవారిని కలిసి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకుని తన పరిధి మేరకు వారికి సహాయం చేస్తున్నానని వెల్లడించారు.

రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఈ సహాయ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.చిట్టమ్మ, కేదార్నాథ్, బద్రీనాథ్, జానకి, వర, ఝాన్సీ, కుమారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికనేత ఎస్.గంగాధర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం

**భీమునిపట్నం, విజయభాను న్యూస్ :** కార్మిక నేత ఉత్తరాంధ్ర జ్యూట్ టైగర్ ఎస్.గంగాధర్ రెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమం చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో కాకాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన ఉన్నతమైన కుటుంబంలో పుట్టి విద్యభ్యాసం కాకినాడ, రాజమండ్రిలో డిగ్రీ వరకు చదివి, లాయర్ అవ్వాలనే తపనతో విశాఖపట్నం యూనివర్సిటీలో "లా " కాలేజీలో చేరి చదువు పూర్తి చేసుకుని, ప్రముఖ లాయర్ రచయిత అయిన రాచకొండ విశ్వనాథ్ శాస్త్రి వద్ద శిష్యుడుగా చేరి అనుభవం సంపాదించు కొని, కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై ఎస్ఎఫ్ఐ లీడర్ గా నాయకత్వం లక్షణాలు తనదైన రీతిలో కమ్యూనిస్టు పార్టీలో చేరినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో అనేక పరిశ్రమలలో నాయకత్వం వహిస్తూ, కార్మికుల హక్కులపై రాజీ లేని పోరాటం చేస్తూ, మేనేజ్మెంట్ లకు పక్కలో బల్లెం గా వ్యవహరించి కార్మికుల సమస్యలను తన విధిగా భావించిఎన్నో కార్మిక హక్కులను సాధించిన ఘనత ఎస్ గంగాధర్ రెడ్డి కే దక్కిందనీ అన్నారు. 1977వ సంవత్సరంలో చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు నాయకత్వానికి వచ్చిచిట్టివలస జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం యూనియన్ కుఅధ్యక్షుడిగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారనీ అన్నారు.

1978 లో కార్మికుల పిల్లలకు వారసత్వ హక్కు సంపాదించారనీ హెచ్ ఆర్ఏ

నైట్ షిఫ్ట్ అలవన్సు,13 పర్సెంట్ బోనస్ ను

18 రూ పెరిగిన డీఏ విషయంలో మూడు కోర్టులలో నెగ్గి కార్మికులకు ఏరియర్స్ తో సహా ఇప్పించిన ఘనత, తిరుగులేని ఖ్యాతిని సంపాదించుకున్నారనీ అన్నారు.320 రూ జీతాల నుండి సుమారు 5,500 రూపాయలు జీతాలు సాధించిన ఉత్తరాంధ్ర జ్యూట్ టైగర్ గా పేరు పొందారనీ అన్నారు. చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యల పై పోరాడలేని పరిస్థితుల్లో చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు మేలు చేయలేక పోయామని మదనతో గంగాధర్ రెడ్డి 2017 లో కన్ను మూసారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలాపు శంకర్ రెడ్డి,యూనియన్ నాయకులు దల్లి అప్పలరెడ్డి, ఎం.ఆది నారాయణ, ఎస్.ఈశ్వర్రావు, జి.రమణ, యు.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీకి సవాల్ విసిరిన వైసీపీ నాయకులు

## నాయకులు మధ్య ముదిరి పాకాన పడుతున్న నల్లరాయి క్వారీ



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : నల్లరాయి క్వారీకి సంబంధించి ఒకే పార్టీలో రెండు వర్గాలుగా ఉన్న నాయకులు ప్రస్తుతం ఏకమయ్యారు. అదే పార్టీలో ఉన్న మండల ప్రెసిడెంట్ కి సవాల్ విసురుతున్నారు. జిల్లాలోని మాకవరపాలెం మండలం జి కోడూరు సర్వే నెంబరు 332లో 600 ఎకరాల నల్లరాయి క్వారీ కి సంబంధించిన విషయం నాయకులు మధ్య చిచ్చు రేపుతోంది. సీఐ,ఎస్ఐ క్వారీని సందర్శించారు. జీ కోడూరు మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు వెలగా వెంకటరమణ ప్రస్తుత సర్పంచ్ సీఎం బొడ్డేడ వెంకటరమణ కలిసి దళిత రైతులకు మద్దతుగా నిలిచారు. మా గ్రామానికి సంబంధించిన విషయంలో పై గ్రామాల నాయకులు జోక్యం చేసుకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వారి వెంట చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు మద్దతుగా నిలిచారు.

## ఘనంగా భగవాన్ శ్రీ హనుమాన్ జయంతి



గాజువాక (విజయభాను న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామం లో ఆంజనేయులు ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఏండపల్లి రాంబాబు (టీచర్) భజన కార్యక్రమాలకు డోలకు గండేరు నిరీక్షణ రావు అన్నదాన కార్యక్రమం లో విరాళం గా కిముడుపల్లి గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామరాజు ,రాంబాబు,సన్యాసిరావు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంను సందర్శించిన కలెక్టర్ రవి పటాన్ శెట్టి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం గొర్లివాన్ని పాలెం పంచాయతీ లో జే ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ లో వున్న ఇండోర్ స్టేడియం ను పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఇచ్చిన వినతిపత్రం మేరకు గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ సెట్టి సందర్శించారు.

ఈ సందర్భంగా సందర్శించి బుష్ క్లియరెన్స్ మరియు జంగల్ క్లియరెన్స్ చేసి, పెండింగ్ లో ఉన్న నిర్మాణాలు చేసి, బౌండరీ లు ఫిక్స్ చేసి వెంటనే చర్యలు చెప్పట్టలని, సంబంధిత అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో..

రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, తహసీల్దార్ ప్రకాష్ రావు, శాప్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, వర్రీ హరి తదితరులు పాల్గొన్నారు..

## అమాయకంగా కనిపించే... అమ్మాయిల మోసగాడు అరెస్ట్..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు :అమాయకంగా కనిపించే అమ్మాయిల మోసగాడు చేట్టి గోవింద సాయి ప్రశాంత్ కుమార్ ను పెదబయలు పోలీసులు అరెస్టు చేశారు. సచివాలయ సహ ఉద్యోగిని మాయ మాటలు చెప్పి రెండు సంవత్సరాలు సహజీవనం చేసి ఆమె దగ్గర అందినంత దోచుకుని పెళ్లిదాకా వచ్చేసరికి మోసం చేసి పారిపోయాడు. దీంతో బాధిత మహిళ ఆ యువకుడి స్వగ్రామం దారెల పంచాయితీ సర్పంచ్ కు ఫిర్యాదు చేయగా పంచాయితీకి పిలిచినా రాకుండా తప్పించుకు తిరిగాడు. దీంతో బాధిత మహిళ పెదబయలు పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించింది. పోలీసులు చాకచక్యంగా ఆయనకు రాప్పించి కుటుంబ సభ్యులతో సహా పలుమార్లు పెళ్లి చేసుకునేందుకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా యువకుడు తప్పులను ఒప్పుకొంటూనే పెళ్లి చేసుకోనని తేల్చేయడంతో బాధిత మహిళా ఫిర్యాదు మేరకు ఆ కేటుగాడిని పోలీసులు అదుపులో తీసుకొని దర్యాప్తు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఏజెన్సీలో కూడా రోజురోజుకు అమాయక మహిళలను అమ్మాయిలను టార్గెట్ చేస్తూ కొంతమంది కేటుగాళ్లు మాయ మాటలు చెప్పి మోసం చేసి దొరికింది దోచుకుని ఊడ ఇస్తున్నారు. ఇప్పటికైనా ఏజెన్సీలో మహిళలు అమ్మాయిలు ఇటువంటి కేటుగాళ్ల వలలో పడకుండా జాగ్రత్త వహించాలని పలువురు కోరుతున్నారు.

## దాసాంజనేయ దేవాలయంలో ఈ నెల14 న హనుమాన్ జయంతి



**భీమునిపట్నం, విజయభాను న్యూస్ :** స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న దాసాంజనేయ దేవాలయంలో ఈనెల 14న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి విశేషపూజలు నిర్వస్తామని ఆలయ అర్చకులు వంశీ మోహన కృష్ణమా చార్యులు తెలిపారు. ఆరోజు ఉదయం స్వామివారికి 108 నారికేర జలాలు పంచామృత పళ్ళ రసాలు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు భూర్జి పత్రాలతో పూజ సింధూర అర్చనలు శాహస్త్ర పూజ సాయంత్రం 5 గంటలకు శ్రీ రామ నామ సంకీర్తనం, హనుమాన్ ఛాలీసా ,6 గంటలకు శ్రీ హనుమత్ వైభవం,పురాణ ప్రవచనం శ్రీమాన్ గాడపర్తి నర్సింహాచార్యులు చే కడు వైభవంగా జరుపబడుననీ చెప్పారు. అనంతరం మంగళాశాసనం, తీర్థ, ప్రసాదగోష్ఠి జరుగునని అన్నారు.

## 16న కుంచమాంబ అమ్మవారి పండగ



గాజువాక (విజయభాను న్యూస్ ): పాత గాజువాకలో గ్రామ దేవత కుంచమాంబ అమ్మవారి ప్రదాన పండగ ఈనెల 16 నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 15న తోలేళ్ల సంబరం నిర్వహించడం జరుగుతుందన్నారు. 16 అనుపు కార్యక్రమం ఉంటుందన్నారు. పండగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

## ఉచిత బీపీ, షుగర్ వైద్య సేవలు



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ప్రతి నెల రెండవ గురువారం ఉచిత బీపీ, షుగర్ చెకప్పులు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్. సూర్య తేజ అందరికీ చెకప్ చేసి, మందులు ఇచ్చి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా మందులు వాడాలని, తగిన వ్యాయామం కూడా చేయాలని, ఆహార నియమాలను పాటించాలని వారు సూచించారు. ఈ వైద్య శిబిరంలో స్నేహ సంధ్య వైద్య బృందం పుండరీ కాక్షయ్య గారు, మధుమతి, కమల ప్రియ మొదలైన వారు పాల్గొన్నారు. అందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని, ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు.

## నేడు విద్యుత్ కి అంతరాయం

భీమునిపట్నం, విజయబాను న్యూస్ : 33/11 కె.వి భీమిలి కాపులుప్పాడ, చేపలుప్పాడ,కళింగ సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని ప్రతిపాదించడంతో శుక్రవారం భీమిలి,జె.వి అగ్రహారం, కొత్తవలస,కృష్ణా కాలనీ, ఎగువపేట,కీతిన్ పేట,డెక్కతి పాలెం, మరడపాలెం,మహాలక్ష్మీ పురం, రాజలింగంపేట, మామిడిపాలెం, రాయిపాలెం, కె.మూలకుద్దు, రేఖవానిపాలెం, యలంపేట, నేరెళ్ళవలస గంగడిపాలెం, కాపుల దిబ్బడిపాలెం, మంగమారిపేట, నగర పాలెం,తిమ్మాపురం,చుక్కవానిపాలెం, నిడిగట్టు, రామయోగి అగ్రహారం,చేపల దిబ్బడిపాలెం, చేప లుప్పాడ,చిన ఉప్పాడ,కొత్తూరు,పెద్ద ఉప్పాడ, వుక్కిళ్ళపాలెం, గొల్లలపాలెం, కాపులుప్పాడ,కల్లివానిపాలెం,పరదే పాలెం,రెడ్డిలపాలెం, సోమన్నపాలెం ఏరియా ప్రాంతాల్లోఉదయం 9 నుండి సాయంత్రం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందనీ ఎపిఈపిడిసిఎల్ చిట్టివలస సహాయక ఇంజనీర్ కార్యనిర్వాహణాధికారి శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### సుప్రీం ధర్మాగ్రహం

ఎన్నికల వేళ కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్ల చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకున్న బిజెపి ఎత్తుగడలను దేశ సర్వోన్నత న్యాయస్థానం నిలువరించి న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలిపింది. సుప్రీం కోర్టు విచారణలో ఉన్న అంశంపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా బహిరంగంగా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వెలిబుచ్చి రాజ్యాంగ ధర్మాన్ని కాపాడింది. రాజకీయాలు చేయడం మానుకోవాలని, వ్యవస్థలపై గౌరవ మర్యాదలు ఉంచాలని గడ్డి పెట్టింది. తరచు ఉద్రేక, విద్వేష, వివాద ప్రసంగాలు చేయడానికి పోటీలు పడుతున్న బిజెపి, పరివార ముఠాలకు 'సుప్రీం' ధర్మాగ్రహం చెంప పెట్టు వంటిది. అవినీతి, అక్రమాలు, పాలనా వైఫల్యాలతో కర్ణాటక బిజెపి ప్రభుత్వ అడుగు జారింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న తలంపుతో తన అసలు సిసలు మెజారిటీ వాద ఆయుధాన్ని బయటికి తీసింది. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనకబడ్డ ముస్లింలకు ఉద్యోగాలు, విద్యా సంస్థల ప్రవేశాల్లో ఇప్పటికే ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను మొన్న మార్చిలో బిజెపి సర్కారు రద్దు చేసింది. రాజకీయంగా ప్రాబల్యం కలిగిన లింగాయత్, వొక్కలిగ కులాలకు చెరో రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఈ చర్యను కొందరు సుప్రీంలో సవాల్ చేయగా, ప్రభుత్వ నిర్ణయ అమలును తాత్కాలికంగా సుప్రీం నిలిపివేసింది. విచారణ జరుగుతోంది.

ఒక వైపు సుప్రీంలో విచారణ జరుగుతుండగా, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో మత ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని మెజారిటీ ఓట్ల సమీకరణ లక్ష్యంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కోర్టు విచారణలో ఉన్న అంశంపై బహిరంగ వ్యాఖ్యలు చేయడం కోర్టు ధిక్కరణ అవుతుంది. ఈ చిన్న విషయం కేంద్ర హెూం మంత్రి స్థాయి వ్యక్తికి తెలియక కాదు. ఉద్దేశపూర్వకంగానే షా ఆ విధంగా మాట్లాడారన్నది సుస్పష్టం. న్యాయస్థానాలను ప్రభావితం చేసేలా వ్యాఖ్యానించడం, బెదిరింపులకు దిగడం బిజెపి, సంఘ పరివారానికి అలవాటైన విద్యే. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక ఈ ధోరణి మితిమీరిపోయింది. వివాదాస్పద బాబ్రీ మసీదు- అయోధ్య తీర్పు వెలువడక ముందే అమిత్‌షా ఇలానే మాట్లాడారు. శబరిమల కేసు విషయంలోనూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తమ అధికార పత్రిక 'ఆర్గనైజర్'లో న్యాయ వ్యవస్థ పాశ్చాత్య దేశాలకు అనుకూలంగా పని చేస్తోందని తెగనాడారు. స్థానిక మెజారిటీ హిందువులకు వ్యతిరేకంగా తీర్పులు చెబుతోందని, వ్యవస్థ మారాలని హుకుం జారీ చేశారు. న్యాయ వ్యవస్థను ఈ విధంగా బ్లాక్ మెయిల్ చేసేందుకు సాహసిస్తున్నారంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండ చూసుకునే.

కేంద్రంలో మోడీ సర్కారు వచ్చాక అన్ని వ్యవస్థల్లోకి హిందూత్వ శక్తుల చొరబాటు కొనసాగుతోంది. న్యాయ వ్యవస్థ అతిక్రమణకూ తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మోడీ కార్పొరేట్-మతోన్మాద విధానాల అమలుకు న్యాయ వ్యవస్థ చాలా సందర్భాల్లో అడ్డుగా నిలుస్తోంది. రాజ్యాంగం, చట్టాల పరిరక్షణ కర్తవ్య నిర్వహణలో భాగంగా కోర్టులు ఆ విధంగా స్పందిస్తున్నాయి. అది గిట్టని మోడీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో రాజకీయ జోక్యానికి దారులు వెతుకుతోంది. జడ్జిల నియామకాలపై నిర్ణయం తీసుకునే కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధిని చేర్చాలంటోంది. న్యాయ వ్యవస్థ స్వతంత్రత దెబ్బతింటుందని సుప్రీంకోర్టు అందుకు నిరాకరిస్తోంది. ఈ మధ్య కాలంలో జడ్జిల నియామకాలపై కొలీజియం చేసిన సిఫారసులను కేంద్రం తొక్కిపట్టిన ఉదంతాలున్నాయి. తరచు న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు న్యాయస్థానాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల అధికారా లకు రాజ్యాంగం కొన్ని పరిధులు గీసింది. ఏ వ్యవస్థా ఆ గీతలను దాటరాదు. ఈ రాజ్యాంగ నిర్దేశాన్ని వ్యవస్థలు తప్పక పాటించాలి. అతిక్రమిస్తే రాజ్యాంగ సంక్షోభం ఏర్పడుతుంది. ఈ సూక్ష్మం ఎల్లవేళలా వ్యవస్థల మననంలో ఉండాలని కేశవానంద భారతి కేసు సహా పలు సందర్భాల్లో సుప్రీం నొక్కివక్కాణించింది. తాజాగా సుప్రీం వ్యక్త పరిచిన ధర్మాగ్రహంతోనైనా బిజెపి, పరివారం బుద్ధి తెచ్చుకోవాలి.

## పరిపాలన చేతకాని సీఎం జగన్ రెడ్డి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): పరిపాలన చేతకాని సీఎం వై ఎస్ జగన్ రెడ్డి అని టీడీపీ మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రంలో యువత భవిష్యత్ నాశనం అయ్యిన తర్వాత గంజాయిపై ఉత్తరాంధ్ర పోలీసులు మీటింగ్ పెట్టినందుకు సంతోసిస్తున్నాను అని వ్యంగ్యంగా అన్నారు. గంజాయి అంతా ఒడిస్సా నుంచే వస్తుందని పోలీసు బాసులు చెప్పడం విడ్డూరంగా ఉంది ఇది పచ్చి అబద్ధం అని చెప్పారు. అందరికీ తెలిసిన విషయాన్ని తప్పుదారి పట్టించడమే అని అన్నారు. గంజాయిలో ఏపి నంబర్ వన్ అని నార్కోటిక్ వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్ జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు ఇస్తాడు అని ప్రశ్నించారు. జగన్ వ్యాపారమే చీకటి వ్యాపారం మద్యం రేట్లు పెంచేశాడు, చీఫ్ లిక్కర్ తయారీ చేసి ప్రజలపై వదులుతున్నాడు పరిపాలన చేతకాని వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని అన్నారు. అందుకే పోలీసు బాసులు లేనిపోని ప్రకటనలు చేస్తున్నారు. లక్ష్మీపురం వద్ద 800 గంజాయి పట్టుకున్నారు.దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో 2 లక్షల కిలోల గంజాయి ఎపిలోనే దొరికిందని నార్కోటిక్ చెప్పింది అని గుర్తు చేశారు. ఏపీలో 1775 కేసులు నమోదు చేశారు దేశంలో ఆహారాన్ని అందించడంలో ఏపి కి పేరుంది ఇపుడు గంజాయిని అందించడంలో ఏపీకి పేరొచ్చింది నర్సీపట్నం పరిధిలోనే గంజాయి రవాణా అవుతుంది10 క్లాస్ కుర్రోళ్లని రవాణాకి ఉపయోగిస్తున్నారు.ఇది మీ పోలీసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. రోడ్డు సైడ్ ఉన్న మధుములపై కూర్చుని గంజాయి తాగుతున్నారు.ఉన్న పోలీసుల్లో సీఎం జగన్ సెక్యూరిటీ కోసం 2200 మంది పోలీసులు ఉపయోగించడం వలన రాష్ట్రంలో కేసులు పెరిగిపోయాయని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడం వల్లే రాష్ట్రంలో యువత నిర్వీర్యం అయిపోయింది అని అన్నారు. చార్జిషీట్ పెట్టిన కేసులో 4 వేలు కేసులు పెండింగ్ లో ఉన్నాయి,పట్టుకొని చార్జీ షీట్ వేయనివి 6 వేలు కేసులున్నాయి, విశాఖ పరిధిలో 10 కేసులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. గాజువాకలో గంజాయి కోర్ట్ పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు.

#### కేసులు ఎక్కువగా వున్న నర్సీపట్నంలో ఉండాలి

2020లో జీవో ఆర్డర్ వస్తే ఇంకా కోర్టులు ఎందుకు పెట్టలేదు.జగన్ రెడ్డి నోరిప్పి సమాధానం చెప్పు అని డిమాండ్ చేశారు. పోలీసు డ్రెస్ కి విలువిచ్చి పని చేయండి అని హితవు పలికారు 12 పోలీసు స్టేషన్ లలో స్టాఫ్ ని మార్చండి,యువకులు కి డ్యూటీ వేయండి అని అన్నారు. పొలిటికల్ హెరాస్మెంట్ చేసే సి ఐ డి కి అప్పగించండి అని అన్నారు. అవసరం అయితే సి బి ఐ కూడా పని చెయ్యాలి అని చెప్పారు.

కలర్ ఫోటోలకు పోలీసులు పరిమితము అవ్వవద్దు అని చెప్పారు.ఆత్మ సాక్షిగా పని చేస్తే అప్పుడు అరికట్టగలరు అని అన్నారు. సమావేశంలో మాజీ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యుడు గండి బాబ్జి, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, బైరెడ్డి పోతన్న రెడ్డి, పిఎస్ నాయుడు, గండి దేవుడు బాబు, ఎల్లపు శ్రీనివాసరావు,నడిగట్ల శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి కూతురి పట్ల ఆర్థికంగా ఆదుకున్న తీరు వర్ణతీతం

కాకినాడ మే 11 : వార్తల సేకరణ విషయంలో బిజీ లైఫ్ జర్నలిస్టులది. లీడర్లు అందరూ పార్టీ నేతలు అధిక సంఖ్యలో నా యందు ఆసక్తి చూపి మా అమ్మాయికి ఆపరేషన్ ఉంది అనగానే ముందుకి వచ్చి నన్ను బాధ లో నుంచి బయటకి పడేసినారు. నమస్తే నా తోటి జర్నలిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక నమస్కారం చేస్తూన్నా?. నేనైతే మనవాళ్ళకి ఎప్పుడు మోసం చేయలేదు నా కూడా వచ్చిన వాళ్లకు కూడా ఎప్పుడు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అంతా ఇబ్బంది కలాగ చేయలేదు. గతంలో కరోనా టైం లో కూడా మమ్మల్ని ఒక వివక్షత తో చూశారు తప్పు . మాకు ఎటువంటి సహాయ సహకారాలు అందజేయలేదు. ఇప్పుడు కూడా మన మిత్రులు అందరూ ఉదయం లేవగానే ఏదో వార్తలు టైంలో బిజీగా ఉంటారు. కానీ నేను వాళ్ళని ఎప్పుడు తప్పు పట్టాను. వార్త సేకరణ విషయంలో కష్టాన్ని నమ్మి ఇష్టపడతారు. అందుకే ఆర్థికంగా సుఖపడతారు. ఇది ఇలా ఉంటే అసలు నేను ఈ ప్రస్తావన తేవడానికి ముఖ్య కారణం. ఏమిటంటే. మళ్లీ ఆపద వచ్చింది కాబట్టి ఇప్పుడు నా మనసులో ఉన్న ఆవేదన చెబుతున్నాను అంతే. నన్ను క్షమించండి. మీకు నా బాధ చెప్పుకుంటున్నందుకు. లక్ష్మీ హాస్పిటల్ లో మా అమ్మాయికి ఆపరేషన్ కుడి చేతికి చిన్న వయసు లో ప్లేట్ లు వేయడం, ఈరోజు. మళ్లీ ప్లేట్ లు తీయడానికి ఆపరేషన్ నిమిత్తం సహకరించిన వాళ్ల కి అందరూకి నమస్కారం.కానీ నేను మాత్రం చాలా మంది కి సహకరిస్తూన్న నా ఫ్రెండ్ లు అందరూ కి సంబంధించిన మీడియా సహోదరులు అందరూ కి వందనాలు.మన మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ నాకు తెలుసు ఎందుకు బాస్ ఏమీ లాభం. నాకు మీడియా ప్రతినిధుల బృందం కూడా ఏ విధమైన సంబంధం లేని విధంగా బాధ్యత కలిగిన వారు కూడా ఏమీ పట్టాన అర్థం లేకుండా ప్రవర్తిస్తారు.నాకు అయితే మన పేపర్స్ సంస్థ సంబంధించిన మీడియా ప్రతినిధుల బృందం కూడా ఏమీ సహాయం చెయ్యలేదు. మాట సహాయం, ఆప్యాయంగా ,బాగుందా ఎలా ఉంది అమ్మాయి అని పలకరింపు , ఆర్థిక సహాయం మరియు ఫోన్ పే చేసిన వారు నాకు సహాయ సహకారాలు అందించిన వారు రాజకీయ పార్టీలు కలిసి అందరూ బి.జె.పి, వై.ఎస్.ఆర్.సి.పి., టి.డీ.పి.,జనసేన నాయుకులు అందరూ అధిక సంఖ్యలో తోట్పాటు కి అన్ని రకాలుగా నన్ను ఆదుకున్నారు. వాళ్లకి ఎప్పటికీ నేను రుణపడి ఉంటాను. అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు.

## బీసీలపై కేసులు తగదు



కాకినాడ, మే 11: కాకినాడ కుంభాభిషేకం రేవు వద్ద వద్ద తమ బతుకు దెరువు కోసం పోరాటం చేస్తున్న బీసీ వర్గానికి చెందిన మత్స్యకారులపై కేసులు పెట్టడం తగదని 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ పేర్కొన్నారు. కేసులను ఎదుర్కొంటున్న తుమ్మల రమేష్, సునీత ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. కాకినాడ రేవులో సుమారు 200 సంవత్సరాల క్రితం పైబడి అక్కడ వేట ద్వారా మత్స్య సంపాదన తెచ్చుకొని అమ్ముకుంటున్న వారిపై సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కావాలని కేసులు పెడుతున్నారని గణేష్ చెప్పారు. బీసీలపై కేసులు పెట్టకుండా పార్టీ పరంగా ఎదుర్కోవాలని బీసీలపై కక్ష సాధింపు తగదన్నారు. తుమ్మల రమేష్ గత పది రోజుల నుండి కనిపించట్లేదని వారి ఇంటికి వెళ్లి పరామర్శించినట్లు చెప్పారు. బీసీల అనిచి వేస్తే తగిన గుణపాఠం చెప్తామని మాకిరెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు చొల్లంగి వేణుగోపాల్, పప్పు దుర్గాప్రసాద్, ఏవిడి మెంటారవు, కాలా సత్యనారాయణ, వనపర్తి బద్రి తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీవారి ప్రతిష్ట కార్యక్రమం



కాకినాడ, మే 11: స్థానిక దేవాలయం వీధిలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాస్వామి ఆలయంలో శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఉదయం9.18 నిమిషాలకు పద్మభూషణ్ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రతిష్ట జరిగింది. కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) ఆలయ ప్రధాన విగ్రహం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి విగ్రహం సమకూర్చగా కార్యక్రమ నిర్వహకులు కంతేటి కాశీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఓవైపు రుత్వికుల వేద పఠనం, మరోవైపు భక్తుల జై శ్రీమన్నారాయణ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉండగా స్వామి వారి, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వీనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుంభప్రోక్షణ, గోపుర ప్రోక్షణ, శిఖర కలశల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ఠ తో పాటు ప్రధమ ఆరాధన, మహానైవేద్యం, మంగళ శాసనాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారులు శ్రీమాన్ అవసరాల వేంకట రామానుజాచార్యులు, శ్రీమాన్ శ్రీ కిరణ్ యాజ్ఞీకంలో ఈ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ,కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాధ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీలు దర్శించి ఆశీస్సులు తీసుకున్నారు. నగర ప్రముఖులుపెద్ది రత్నాజీ, 30 డివిజన్ మాజీ కార్పోరేటర్ రాగిరెడ్డి బన్ని, ఆలయ చైర్మన్ జోతారామ్ చౌదరి, కార్యనిర్వహణాధికారి రాపర్తి రాజేశ్వరరావు ఈ కార్యక్రమాలు దగ్గర ఉండి పర్యవేక్షించారు.

కంతేటి కాశీ, గ్రంధి బాబ్జి, సోము దుర్గా ప్రసాద్, కంతేటి సాయిబాబు, సామా సత్యనారాయణ, వంకాయల రాజ్ కుమార్, సామా వెంకట బాస్కర్, కొత్త నానాజీ, జూలుమూరి నానాజీ, సామా సత్యనారాయణ మూర్తి, సామా సతీష్, గుల్లపూడి సత్యనారాయణ, బాదం శ్రీనివాసరావు, బచ్చు విద్యాసాగర్, గ్రంధి నిహార్ చలపతిరావు, గుల్లపూడి నందు, సామా శ్రీనివాస్ పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి ఈ ఆలయ నిర్మాణానికి ద్రోహద పడ్డారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మున్సిపల్ పార్కులను ఆహ్లాదం కోసం తెరవాలి : పితాని..

కాకినాడ... పేద మధ్యతరగతి వర్గాలకు ఉపయోగకరంగా ఉండే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని పార్కులకు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని తూరంగి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు పితాని రాము గత సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రజా స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేయడం జరిగింది. అయితే ఆ ఫిర్యాదును వ్యక్తిగతంగా భావించి తోసిపుచ్చడం జరిగిందని అనంతరం గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేష్ కుమార్ వావిరాలకు తిరిగి పిర్యాదు చేయడం జరిగింది. వేసవి సెలవుల్లో పిల్లలకి ఆటవిడుపుగా ఉండేందుకు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రభుత్వ పార్కులను తెరిచి ఉంచాలని చేసిన ఫిర్యాదు పై మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జ్ కలెక్టర్ మహేష్ కుమార్ వావిరాల స్పందించి రెండు రోజుల్లో ప్రజాప్రయోజనాల ప్రయోగార్థం పార్కులను ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము మీడియాకు వెల్లడించారు.

## సీ హారియర్ మ్యూజియం ప్రారంభించిన ముఖ్యమంత్రి



రామ్ నగర్ లో 13.50 కోట్లు రూపాయలతో వి.ఎం.ఆర్.డి.ఎ. నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ లను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసారు. భీమిలి వద్ద 2486.38 లక్షల రూపాయల వ్యయంతో(1491.83 లక్షల రూపాయలు కేంద్ర వాటా, 994.55 లక్షల రూపాయలు రాష్ట్ర వాటా) నిర్మించనున్న ఫిష్ లాండింగు సెంటరుకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేసారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా, ఐ.టి.శాఖ మంత్రి గుడివాడ అమరనాధ్, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, తూర్పునావికాదళ అధికారి అడ్మిరల్ బిష్వజిత్ దాస్ గుప్త, చీఫ్ విప్ కరణం ధర్మశ్రీ, టి.టి.డి. చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టరు డా. ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మ , మేయరు గొలగాని హరివెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, బి.సత్యవతి, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణయాదవ్, వరుదుకళ్యాణి, పండుల రవీంద్రబాబు, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, డిప్యూటీ మేయరు కట్టుమూరి సతీష్, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంబేరుపురంలో రైతన్న ఇంట చదువుల సరస్వతి

**- టెన్త్ ఫలితాలలో 600 కు 575 మార్కులు సాధించిన దాడి సునీత**

**- సంభ్రమాశ్చర్యంలో తల్లిదండ్రులు**



చోడవరం (విజయభాను న్యూస్) : మండలంలోని అంబేరుపురం గ్రామానికి చెందిన దాడి వాణి,ప్రసాద్ దంపతుల కుమార్తె దాడి సునీత ఇటీవల విడుదలైన టెన్త్ ఫలితాలలో 600 కు గాను 575 మార్కులు సాధించి చలపతి స్కూల్లో ప్రధమ స్థానంలో నిలిచింది. సునీత తల్లిదండ్రులు వాణి ప్రసాద్ లు అంతగా చదువుకోకపోయినా తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలనే ఉద్దేశంతో వ్యవసాయం చేసుకుంటూచదివించుకుంటున్నారు. కుమారుడు దిలీప్ కుమార్ కరోనా సమయంలో త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు నిర్వహించిన కాంపిటేటివ్ ఎగ్జామ్ లో 89 మార్కులు తో ఉత్తమ ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ నూజివీడులో ప్రస్తుతం చదువు తున్నాడు. అన్నయ్య దిలీప్ కుమార్ స్ఫూర్తితో సునీత ప్రణాళికతో చదివి టెన్త్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించింది. దీంతో తల్లిదండ్రులు సంబరం ఆశ్చర్యం లో మునిగి తేలుతున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పాఠశాల ఉపాధ్యాయుల బోధనతోపాటు, చలపతి



పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ పాఠశాల ఇన్చార్జ్ వెంకట్రావు తీసుకున్న శ్రద్ధ ఎంతో ఉందని అన్నిటికీ మించి తల్లిదండ్రుల వాణి ప్రసాద్ అన్నయ్య దిలీప్ కుమార్ ప్రోత్సాహం ఎంతో ఉందని భవిష్యత్తులో చదువులో మరింత, రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని సునీత తెలిపింది. కాగా టెన్త్ లో మంచి మార్కులు సాధించిన సునీతను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కన్నూర్లో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నాయకులుకు కార్యకర్తలకు టిడిపి అధ్యక్షులు చిన్న పిలుపు**



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కు ,కార్యకర్తలు కుటుంబ సభ్యులు అందరూ నేడు సాయంత్రం 6 గంటలకి కన్నూరు పంచాయతీ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అను కార్యక్రమం ఉంది అని మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న పేర్కొన్నారు... ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి విచేయుచున్నారు అన్నారు.. అతిథులు గా బండారు అప్పల నాయుడు ( రాష్ట్ర కార్యదర్శి) పైలా జగన్నాథ రావు (మాజీ జెడ్పీటీసీ సభ్యులు), మాసవరపు అప్పల నాయుడు(మాజీ ఎంపీపీ) , అట్ట సన్యాసి అప్పారావు బిసి సెల్ కార్యదర్శి) , నగిరెడ్డి చిన్నా రావు ( బిసి సెల్ నియోజక వర్గం అధ్యక్షులు), కూండ్రపు శ్రీ రామ్ మూర్తి (క్లస్టర్ ఇంఛార్జి), బొండా సన్ని దేముడు ( టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు) ఇందల కొండల రావు (పార్టీ ప్రధాన కార్యదర్శి) , రొంగలి గోపాల కృష్ణ (అనకాపల్లి జిల్లా టీ ఎన్ టి యు సిఅధ్యక్షులు) గోర్లి శ్రీనివాస్ (మాజీ ఎంపీటీసీ డాక్టర్ సెల్ అధ్యక్షులు), పైలా వరలక్ష్మి (మహిళా అధ్యక్షురాలు), పైల చిన్న అక్కు నాయుడు (మండల తెలుగు యువత అధ్యక్షులు) వస్తున్నారు అన్నారు.. కావున మండలం లో టిడిపి నాయుకులు, కార్య కర్తలు,మహిళలు పెద్ద ఎత్తున రావాలి అని ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న కోరారు.

# క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులతో ముఖ్యమంత్రి ఆత్మీయ సమావేశం

- **డా.వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**
- **ప్రపంచ కప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు రూ.10 లక్షల చొప్పున నగదు బహుమతి**
- **ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించిన ముఖ్యమంత్రి**
- **వైజాగ్ స్టేడియం వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ..**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన యువ క్రికెటర్లకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం ఉంటుందని, అంతర్జాతీయ క్రికెటర్లను తయారు చేయడంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్క రోజు పర్యటన నిమిత్తం గురువారం విశాఖపట్టణం చేరుకున్న ఆయన పోతిన మల్లయ్యపాలెం డా.వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముందుగా స్టేడియం ముందరి భాగంలో ఏర్పాటు చేసిన డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్టేడియం లోపల ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని యువ క్రీడాకారలు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, విశాఖపట్టణం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా క్రికెట్ క్రీడా చారిత్రాత్మక విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి సందర్శించారు. అనంతరం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన కె. అంజలి శర్వాణి, అండర్ -19 విభాగంలో ప్రాతినిధ్యం వహించిన శబనంకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నగదు బహుమతి అందజేశారు. మెడల్స్తో సత్కరించి అభినందించారు. ఈ క్రమంలో అక్కడకు విచ్చేసిన సుమారు 100 మంది యువ క్రీడాకారులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. కుశల ప్రశ్నలు వేసి వారితో ఆత్మీయంగా మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులు మరింత మంది తయారయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. తగిన ప్రణాళికలు రచించి ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, తితిదే ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, బివి సత్యవతి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, ప్రభుత్వ విప్ లు కరణం ధర్మశ్రీ, కోరుముట్ల శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, అదీప్ రాజ్, రెడ్డి శాంతి, వివిధ కార్పొరేషన్ అధ్యక్షులు కెకె రాజు, ఓబుల్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, విశాఖ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా పై అవగాహన



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : మలేరియా మా సోత్సవాలు లో భాగంగా గురువారం విశాఖ జిల్లా డి ఎం ఓ మణి హాజరై భీమిలి మండ సమాఖ్య సమావేశమందిరంలో మండల విఓఏ లకు డెంగ్యూ , మలేరియా జ్వరాలు ఏ దోమలు వలన వస్తాయో దోమలు ఎక్కడ గుడ్లు పెడతాయి, ఎన్ని రోజులు కు దోమ గుడ్లు లార్వా గా మారి దోమగా తయారు అవుతాయో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా టైరు, మనీ ప్లాంటు మొక్క, ఫ్రిజ్ వెనుక నీరు నిల్వ ఉండే భాగం, ఖాళీ కొబ్బరి బొండం, రుబ్బు రోలు, ఇంటి దగ్గర పెంచుకునే మొక్కల తొట్టెలు, దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలను డెమో ద్వారా చూపించారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఏవిదమైన చర్యలు తీసుకోవాలనే విషయాలను సమావేశాలలో సంఘ సభ్యులకు అందరికీ దీనిపై అవగాహణ కల్పించి, గ్రామాలలో ఈ సంవత్సరం ఏ ఒక్కరు కూడా డెంగ్యూ, మలేరియా వ్యాధి బారిన పడకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఏ పి ఎం బి రంగా రావు, మెడికల్ సిబ్బంది, సి సి ఎస్ వి డి ఎ లు పాల్గొన్నారు.

# చిత్రలేఖన పోటీల వల్ల సృజనాత్మకత పెరుగుతుంది



ములగాడ (విజయభాను న్యూస్) : చిత్రలేఖన పోటీల్లో పాల్గొనడం వల్ల సృజనాత్మక శక్తి పెరిగి, మేధస్సు వికసిస్తుందని ప్రముఖ కవి కె. సత్తిరాజు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం ఆయన చిత్రలేఖన పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ- చిత్రలేఖన పోటీల వల్ల ఊహా శక్తి, పరిశీలనా జ్ఞానం పెరుగు తాయని అన్నారు. అనంతరం పోటీలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ నిర్వహించారు. పోటీలలో దాదాపు 50మంది చిన్నారులు పాల్గొని, ప్రకృతి రమణీయతపై, పర్యావరణం పై చిత్రాలను వేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బి. సత్యానందం, తనుషా వ్యవహరించారు. పోటీల అనంతరం చిన్నారులకు గేయాలను నేర్పారు. కార్యక్రమంలో చిన్నారులు ఆసక్తితో పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలపై

## విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కలిసిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలో విద్యావ్యవస్థలో నెలకొన్న పలు సమస్యలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మన్యం, అల్లూరి విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గౌరవ లిశ్రీ బొత్స సత్యనారాయణలి గారిని కలిసి సమస్యలను వివరించారు.అనంతగిరి ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి అనంతగిరి మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయం మంజూరు చేయాలని, అదే విధంగా గతంలో ఎస్ఎస్ సి నిధులతో నిర్మాణ దశలో నిలిచిపోయిన పలు పాఠశాల భవనాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయాలని మంత్రి గారికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పూర్తిగా పాఠశాల భవనాలు లేనటువంటి ఎనిమిది పాఠశాలలకు భవనాల మంజూరు చేయాలని వాటి పేర్లతో సహా ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. నిధుల మంజూరుకు హామీ ఇస్తూ అల్లూరి డి ఈ ఓ కు ప్రతిపాదన పంపాల్సిందిగా సిఫారసు చేశారు. 10 మంది విద్యార్థులలోపు ఉన్న పలు పాఠశాలలను సమీప పాఠశాలలోకి విలీనం చేసే ప్రక్రియ నుంచి మన్య ప్రాంతంలో సడలింపు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ గారిని ఎంపీపీ నీలవేణి కోరారు.మన్య ప్రాంతంలో ఏ ఒక్క పాఠశాలను మూసివేయడం జరగదని రాష్ట్ర మంత్రి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇవ్వడంపై ఎంపీపీ నీలవేణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు లిశెట్టి గంగాధర స్వామి కో ఆప్షన్ సభ్యుడు లిషక్ మదీనా కమిడిప్రసాద్ మాస్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు ను జయప్రదం చేయండి

**విలేకరుల సమావేశంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల**



పరవాడ, (విజయభాను న్యూస్) : ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచుల సమస్యల సాధనకై ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు ఈనెల 13వ తేదీ శనివారం నాడు అనకాపల్లి లోని, వై. ఎం.వి.ఏ. కమ్యూనిటీ హాల్ (కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర, గాంధీ మార్కెట్, అనకాపల్లి,) నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును అనిజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు పేర్కొన్నారు.. గురువారం ఆమె పరవాడ మండలం ముత్యాల పాలెం గ్రామంలో గల ఆమె స్వగ్రామునందు ఏర్పాటు చేయబడిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈ సర్పంచుల సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులుపాల్గొనే దరు అని అన్నారు..జిల్లాలోని సర్పంచులు పడుతున్న ఇబ్బందులపైనా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దొంగిలించడం పైనా, నరేగా నిధుల పైనా, సర్పంచుల అధికారాలను తీసివేయడం గూర్చి, గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్ల ద్వారా సర్పంచుల హక్కులు - అధికారాలు, విధులు - బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం గూర్చి మరియు వివిధ సమస్యల పైన ఈ సదస్సులో సవివరంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ పథకాన్ని రూపొందించి తీర్మానాలు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.. కావునా ఉమ్మడి విశాఖ జిల్లా లోని సర్పంచులందరూ అన్ని పార్టీలకు చెందిన వారు రాజకీయాల కతీతంగా ఈ సదస్సులో పాల్గొని, సర్పంచుల నిధులు, విధులు, అధికారాలను లాక్కొని, ఈ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేస్తున్నందున ఈ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ దోరణిని మనందరం కలిసికట్టుగా ఏ విధంగా ఎదుర్కోవాలో ఈ సదస్సులో సర్పంచ్లందరం పాల్గొని చర్చించుకుందాము అని అన్నారు. కనుక తమరు తప్పనిసరిగా ఈ సర్పంచుల సదస్సుకు 13వ తేదీన అనకాపల్లికి విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు ఈ సందర్భంగా కోరారు.. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా చింతకాయల సుజాత ముత్యాలు ఫోన్ నెంబర్ 9849411896 ,దాడి ఎరుకు నాయుడుఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ 9985744888,మోటూరు సన్యాసినాయుడు ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం 9397669999,వై. వినోద్ రాజ్, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ 9849798780,వానాపల్లి ముత్యాల రావ్ కార్యదర్శిఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ 9440043153,చింతకాయల ముత్యాలు ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ 9849411896,బొర్ర నాగరాజు కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్9441584699 తదితరులు జిల్లా నాయకులుగా వ్యవహరిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం సర్పంచ్ చేపలు మసేను స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని

# అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం రద్దు చేయాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ వారికి ఫిర్యాదు

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి చైర్ పర్సన్ పాచిపెంట శాంత కుమారి**

అరకులోయ (విజయభాను న్యూస్) భారతదేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఏపీకాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ పాచి పెంట.శాంతకుమారి ఆంధ్రప్రదేశ్ ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు బోయ వాల్మీకి,బెంతు ఒరియా కులాలను గిరిజన కులాల జాబితాలో చేర్చాలన్నఅసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ కు ఢిల్లీలోబుధవారం లిఖితపూర్వకంగాఫిర్యాదు చేయడం జరిగిందని ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచిపెంట. శాంత కుమారి తెలిపారు. బుధవారం ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ కలిసిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ పాచిపెంట.శాంత కుమారి ఢిల్లీ నుండి అరకులోయ విలేకరులతో మాట్లాడుతూ 2017 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీలో బోయవాల్మీకి,బెంతు ఒరియా గిరిజనేతరులకు సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆ కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని తీర్మనిస్తే ఆనాడువైసిపి పార్టీ ఎమ్మెల్యేలు ప్రతిపక్షంలో ఉంది మద్దతు పలకడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. 24.3.2023న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇదే విషయాన్నితీర్మానం చేస్తే టిడిపి పార్టీ మద్దతు పలకడాన్ని తీవ్రంగా ఆమె విమర్శించారు. ఇదిచాలా దుర్మార్గమని దీనివలన అసలైన గిరిజన తెగలు అన్ని రంగాల్లో నష్ట పోతున్నట్లు జాతీయ ఎస్టీకమిషన్ కు వివరించినట్లు ఆమె తెలిపారు.రాబోయే రోజుల్లో గిరిజన ప్రజానీకానికి ముప్పు వాటిల్లు తుంధని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం తక్షణమే రద్దు చేయాలని పాచిపెంట. శాంతి కుమారి జాతీయ ఎస్టి కమిషన్ను కోరారు.గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగులకువంద శాతం రిజర్వేషన్ కల్పించి నటువంటి జి. ఓ.నెంబర్ 3ను చట్టబద్ధత కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లానన్నారు. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలో అనారోగ్యంతో సుమారుగా 130 మంది మరణించడం జరిగిందని దీనిపైసమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కేసు నమోదు చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో గలఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లనుతక్షణమే

రెవెన్యూ చేయాలని ఆమె కోరారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు జిల్లాఅరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం,పాడేరు నియోజకవర్గంచింతపల్లి మండలం పరిధిలో ఎలక్ట్రికల్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణంఅనుమతులు రద్దు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం నిమ్మలపాడు పరిసర ప్రాంతాలలో అక్రమంగాజరుగుతున్న మైనింగ్ లీజులు రద్దు చేయాలని కూడాఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ కుగిరిజనులహక్కులు,చట్టాలు, కాంగ్రెస్ పార్టీ ఒకటే చట్టబద్ధత కల్పించిందని ఆమె గుర్తు చేశారు.

---

తాగునీటి సమస్యాలు పరిష్కారానికి ప్రధానమంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.421 కోట్ల

## 27 లక్షల 76 వేలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమెండ్

**– బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు**




అల్లూరిరాజు.విజయభాను. న్యూస్.పాడేరు. జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో ప్రతిక సమావేశంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీలోని పద కొండు మండలాలకు 5460 గ్రామాల్లో తాగునీటి పరిష్కరించుటకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జల్ జీవన్ మిషన్ పథకం ధ్వారా రూ.421 కోట్ల 27 లక్షల 76 వేలు మంజూరు చేసింది.దీంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారుల కాంట్రాక్టర్లతో ఆయా పనులు చేపడుతున్నారు. ప్రస్తుతానికి ఏజెన్సీ వ్యాప్తంగా మొత్తం 5460 పనులకు గాను 2548 పనులు ప్రారంభం కాకపోగా,1174 పనులు ప్రగతిలో ఉన్నాయి. అలాగే 1738 పనులు పూర్తి చేశారు.అందుకు గాను రూ.29 కోట్లు వ్యయం చేసినప్పటికీ ఒక్క రూపాయిని కూడా ఈ వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదు.పల్లెల్లోని ప్రజలకు తాగునీటి వసతులు కార్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్క దారి మళ్లించడం ఘోరం. కేవలం రాష్ట్ర ప్రభుత్వం వైఖరి కారణంగా ఏజెన్సీలో జల్ జీవన్ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి.దీంతో గ్రామాల్లోని గిరిజనూలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజల దాహార్తి తీర్చిల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తీవ్రంగా ఖండిచారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి జల్ జీవన్ మిషనను పక్కగా అమలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం పై ఛార్జిసిట్ బీజేపీ తరపున వేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు,ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇంచార్జ్ కురుసా రాజారావు, జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మరియు నాయకులు పాల్గొన్నారు.

---

# ఆదివాసీ ద్రోహులారా ఖబర్దార్

**ఎమ్మెల్యేలు, ఎంపి ఆదివాసులకు వెన్నుపోటు పొడిచారుకేంద్ర ప్రభుత్వ అటవీ సంరక్షణ చట్టం సవరణ పై రాష్ట్ర అధికార,ప్రతి పక్ష పార్టీకి స్పందించాలి.హైడ్రో పవర్ ప్రాజెక్ట్, మైనింగ్ లీజు రద్దు చేయవలసిందే.ఉద్రేకంగా మారిన ఛలో కలెక్టరేట్**




అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..పాడేరు.. కలెక్టరేట్లోపలచొచ్చుకుపోయినగిరిజనులుఆదివాసులకు వెన్నుపోటు పొడిచి, ద్రోహానికి తలపెట్టిన ఎమ్మెల్యేలు ఎంపీ ను గ్రామాల్లో పర్యటనలు నిలదీయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పల నర్స అన్నారు. పాడేరు గిరిజన సంఘం ఆధ్వర్యంలో లో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు గిరిజన సంఘం జిల్లా కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడానికి నాయకులకు అనుమతించకపోవడంతో ఉద్రేకతగా మారింది. నాయకులనే కాదు గిరిజన అందరిని జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపల అనుమతించాలని పోలీసులతో ఘర్షణ పడ్డారు. పోలీసులు ముందస్తు జాగ్రత్తగా మోహరించి ఆందోళనకారులను కలెక్టరేట్లోపలికిఅనుమతించకుండా నిరోధించే ప్రయత్నం చేసినప్పటికీ చివరికి గేట్ను తోసుకుంటూ చొచ్చుకుపోయారు. జిల్లా జెసి ఆందోళనకారులందరినీ కలెక్టరేట్ కార్యాలయం లోపల అనుమతించారు. జెసి గారికి గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వినతి పత్రాన్ని నాయకులు సమర్పించారు. జెసి మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రతిపాదన పై అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని గిరిజనుల అభిప్రాయంగా ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న రివ్యూ పెట్టేసిన పై స్టేటస్ ని తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు హైదరాబాద్ ప్రాజెక్ట్ పై సమగ్రమైన సమాచారాన్ని తెప్పించుకునే విశ్లేషించి గిరిజనుల అభిప్రాయాన్ని అనుగుణంగా నడుచు కుంటామని తెలియజేశారు నిమ్మలపాడు మైనింగ్ పై గ్రామ సభ అభిప్రాయాన్ని ముక్తకంఠంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి లీజురతుకు ప్రయత్నం చేస్తామని జెసి వివరించారు. అటవీ హక్కుల చట్టం అమలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాఖ అధికారులతో సంప్రదించి వీలైన త్వరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గేటు బయట నిర్వహించిన ధర్నాలు (గ్రీటింగ్స్) సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర అధ్యక్షత నిర్వహించగా గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి. అప్పలనర్స మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టడానికి ముందు బోయ వాల్మీకులపై వేకసభ్య కమిషన్ ఏనాడు గిరిజన గ్రామాలు తిరుగలేదని ఎటువంటి సమగ్రమైన అధ్యయనం లేకుండా అర్హత లేని వారిని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించే వరకు ఉద్యమం ఆగదని అన్నారు ఆదివాసులకు గిరిజన ప్రజాప్రతినిధులు వెన్నుపోటు పొడిచి ద్రోహం చేస్తున్నారని గిరిజన ద్రోహులు గ్రామాల్లో పర్యటనకు వచ్చినప్పుడు నిలదీయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు.

---

# వైయస్సార్ పార్టీ నాయకులు

# అత్యవసర సమావేశం మండల అభివృద్ధి కై సమీక్ష



కొయ్యూరు, విజయభాను న్యూస్ : కొయ్యూరు మండల కేంద్రములో జరిగిన వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచలు, బడుగురమేష్ మండల అధ్యక్షులు జల్లి బాబులు వైస్ %పీూా% అప్పన్న వేంకట రమణ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొప్పు రాజులమ్మ,సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ వైస్ %పీూా% అంబటి నూకాలమ్మ సమక్షంలో సమావేశం నిర్వ హించారు అనంతరం సర్పంచ్ నాయకులతో జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలు, సంక్షేమ పథకాలతా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు అనే విషయం సంతోసించదగిన అంశం అని ఇప్పటికే మనం ప్రతీ ఇంటికి కులమత భేదాలు లేకుండా రాజకీయాలు చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతీ గడపకు సంక్షేమ అభివృద్ధి అందించడంలో చరిత్రలో వైయస్సార్ పార్టీ నిలుస్తుంది అని గతంలో కన్న నేడు మన ప్రభుత్వం లొ ఎక్కువ మంచి జరిగింది అని ఆవిషయం పంచాయతీలో ఉన్న గ్రామ సచివాలయంలో ఉన్న లబ్ధిదారులు వివరాలు చూస్తే అర్థం అవుతుంది అని వైయస్సార్ పార్టీ నాయకులు తెలిపారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా నడుం బిగించాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లొ మండల కన్వీనర్ బండి సుధాకర్,ప్రచార కమిటి అధ్యక్షులు దోని బాబ్జీ, పోరం అధ్యక్షులు ముసిలి నాయుడు,మార్కట్ యార్డ్ డైరెక్టర్ అచ్యుత్, సర్పంచ్ నత్తూరు సోమన్నదోర,రత్నం పేట సర్పంచ్ పాటి నూకరత్నం,%వీ% మాకవారం సర్పంచ్, కోడ చింతల్లి,నల్గొండ సర్పంచ్, రాజు కుమారి, మూల పేట సర్పంచ్, రావుల వేంకట లక్ష్మి, వెలగలపాలేం సర్పంచ్, ఇడవాడ సత్యనారాయణ, అంతాడ సర్పంచ్ చంద్రరావు,బకులూరు సర్పచ్ పొట్టిక శ్రీను,కినపర్తి సర్పంచ్ రీమల శ్రీను సడ్డా మల్లేశ్వరి,కొయ్యూరు%ఎజూ%% మల్లికార్జున్,చింతలపూడి పొడుగు రత్నం, బంగారం పేట సర్పంచ్, ఉల్లి పెంటమ్మ,సడ్డా సావిత్రి, మహేష్, బూదరాళ్ల వంతల కుమారి, తిరుపతి మొదలైన వారు పాల్గొన్నారు.

---

# స్కూళ్లు తెరిచే నాటికి నాడు-నేడు పనులు పూర్తి కావాలి

**– విద్యార్థులు డ్రాపవుట్ కాకుండా చర్యలు చేపట్టాలి – భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి**

**– ఫ్యామిలీ డాక్టర్ విధానంపై అవగాహన కల్పించాలి – అధికారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు**

**– రాజాం, గరివిడి మండలాల్లో పర్యటన – క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై పరిశీలన**



**రాజాం, విజయభాను న్యూస్ :** నాడు – నేడు కింద పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తులు, పాఠశాలల ఆధునీకరణ పనులను వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్లు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనులు వేసవి సెలవుల్లోనే పూర్తిచేయాలన్నారు. ఈ పనుల కోసం నిధుల కొరత లేదని త్వరగా పూర్తిచేయడంపై దృష్టిసారించాలని చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తర్వాత చదువును కొనసాగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా గ్రామాల టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్లు, సంక్షేమ కార్యదర్శులు ఒక జట్టుగా ఏర్పడి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. రాజాం మండల పర్యటనలో భాగంగా బొద్దాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ గురవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాడు–నేడు పనులను పరిశీలించారు. పదో తరగతి ఫెయిలైన విద్యార్థులందరినీ ప్రత్యేక తరగతులకు రప్పించి వారందరూ ఉత్తీర్ణులయ్యేలా తగిన శిక్షణ ఇవ్వాలని పాఠశాల ప్రదానోపాధ్యాయుడిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ రాజాం మండలం బొద్దాం, సోపేరు గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఉపాధిహామీ పనులు, హౌసింగ్ కాలనీల నిర్మాణం, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్ భవనాల నిర్మాణాలను, సచివాలయాల పనితీరును, నాడు –నేడు కింద జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. బొద్దాంలోని జగ్గువానిపేట చెరువులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి ఉపాధిహామీ సిబ్బంది, వేతనదారులతో మాట్లాడారు. వేతనాల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. పనుల్లో ఎందరు పాల్గొంటున్నారు, గ్రామ పంచాయతీలో గుర్తించిన ఉపాధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల వేతనాలు అందడంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని ఉపాధిహామీ అధికారులను ఆదేశించారు.

బొద్దాంలోని పేదలందరికీ పథకంలో మంజూరైన ఇళ్ల కాలనీని సందర్శించి లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి చెల్లింపులు జరగలేదని కొందరు లబ్దిదారులు వివరించగా దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. సామూహిక గృహప్రవేశాల కోసం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని గృహనిర్మాణ సంస్థ ఏ.ఇ.ని ఆదేశించారు.

సోపేరు గ్రామంలో మంజూ రైన గ్రామ సచి వాలయం భవనాన్ని పరిశీ లించి దాదా పుగా పూర్తి కావచ్చినందున నెలాఖరు లోగా దీనిని ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. శ్లాబ్ దశలో ఆగి పోయిన రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్ర భవనాలను మరో రెండు నెలల సమయంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డి.ఇ.ని ఆదేశించారు.

గ్రామ సచివాలయాన్ని సందర్శించి వివిధ శాఖల కార్యదర్శులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సచివాలయ కార్యదర్శులకు సరిపడే రీతిలో యూనిఫాంలు సరఫరా కాలేదని మండల అధికారులు వివరించగా రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి సరఫరా చేసేలా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో స్వచ్ఛసంకల్పం కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, పన్నుల వసూలు తదితర అంశాలపై ఆరా తీశారు. సచివాలయం ద్వారా గ్రామంలో అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరోగ్య కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత గల బాలికలు, ప్రసూతి మహిళలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. హెమోగ్లోబిన్ శాతాన్ని కొలిచే హెచ్‌బి మీటర్ వున్నదీ లేనిదీ పరిశీలించి తనే స్వయంగా పరీక్షించుకున్నారు.

ఈ పర్యటనలో ఆర్.డి.ఓ. అప్పారావు, ఎంపిడిఓ శంకర్రావు, ఇ.ఓ.పి.ఆర్.డి. శ్రీనివాస్, తహశీల్దార్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గూడెపువలసలో ఫ్యామిలీ డాక్టర్ విధానం పరిశీలన

గరివిడి మండలం గూడెపు వలసలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణులకు అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మధుమేహం, రక్తపోటు తదితర జీవనశైలి వ్యాధులతో బాధపడుతున్న వారి గుర్తింపు ప్రక్రియ ఎంతమేరకు జరిగిందనే అంశంపై ఆరా తీశారు. ఇప్పటివరకు గ్రామంలోని 74శాతం మందితో సర్వే పూర్తయిన వైద్యులు వివరించగా వందశాతం గుర్తింపు పూర్తిచేయాలని ఆదేశించారు.

ప్రసూతి మహిళలకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఈ కార్యక్రమంపై తెలియజేస్తే వారు మరింత అధికంగా ఈ కార్యక్రమం ద్వారా అందే సేవలను వినియోగించుకునే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.గోవింద, వైద్యాధికారి డా.కె.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

---

## సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే, ఈ ఆదివారం, మే 14న మీ జీ తెలుగులో!

విశాఖపట్నం : సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ని తప్పక చూడండి, మీ జీ తెలుగులో!. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలొడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్రబృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి. ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ..' పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

---

## ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద బిజేపీ నాయకుల శిబిరం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ : బిజేపి రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు గురువారం స్థానిక ఎంఆర్ఒ కార్యాలయం కూడలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అరాచక పాలన పై ఛార్జ్ షీట్ కార్యక్రమాన్ని బిజేపి భీమిలి 3వ డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అధ్యక్షతన జరిగింది స్థానికుల నుంచి అభియోగాలు స్వీకరించడానికి శిబిరం ఏర్పాటు చేసారు, ఈ పిర్యాదులు రేపు అనగా శుక్రవారం భీమిలి పోలీస్ స్టేషన్ లో అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, జిల్లా మత్సకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, 3వ డివిజన్ ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, బడే విజయ్ కుమార్, చెన్నా రాము, కాళ్ళ కాసులు, దొకర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాతాన్ని ఓడించండి!



పక్షవాతం పెద్ద సమస్య. చెట్టంత మనిషిని ఉన్నట్టుండి నిట్ట నిలువునా కూల్చేస్తుంది. చేవలుడిగేలా చేస్తుంది. తీవ్రమైతే ప్రాణాంతకంగానూ పరిణమిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలకు రెండో అతిపెద్ద కారణం పక్షవాతమే. దీన్నుంచి కోలుకున్నా ఎంతోమంది వైకల్యంతో బాధపడటం తెలిసిందే. సరిగా మాట్లాడలేకపోవటం, ఆలోచించలేకపోవటం, ఉద్యోగం కోల్పోవటం, ఆదాయం తగ్గిపోవటం, నలుగురితో కలవలేకపోవటం వంటి ఇబ్బందులూ ఎదుర్కొంటుంటారు. ఇలా ఇది ఆర్థికంగానూ దెబ్బతీస్తుంది. పక్షవాతం ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా రావొచ్చు. మెదడు రక్త నాళాల్లో గడ్డలు ఏర్పడటం, రక్తనాళం చిట్లిపోయి మెదడులో రక్తస్రావం జరగటం.. ఇలా రెండు రకాలుగా పక్షవాతం రావొచ్చు. ఏ కారణంతో రక్త సరఫరా ఆగిపోయినా మెదడుకు తగినంత ఆక్సిజన్ అందదు. ఆ భాగం దెబ్బతింటుంది. చచ్చుబడిపోతుంది. మంచి విషయం ఏంటంటే- దాదాపు అన్నిరకాల పక్షవాతాలను నివారించుకునే అవకాశముండటం. వయసు, కుటుంబంలో ఎవరైనా పక్షవాతానికి గురవటం, మగ ఆడ బేధాల వంటివి మన చేతుల్లో లేకపోవచ్చు. కానీ పక్షవాతానికి దారితీసే చాలా ముప్పు కారకాలను కచ్చితంగా నియంత్రించుకోవచ్చు. పక్షవాతం బారినపడకుండా కాపాడుకోవచ్చు. అలాంటి కొన్ని ముప్పు కారకాల గురించి తెలుసుకొని, అవగాహన పెంచుకోవటం మంచిది.

**అధిక రక్తపోటు**

పక్షవాతానికి అధిక రక్తపోటు ప్రధాన కారణం. నియంత్రించుకోగదగిన ముప్పు కారకాల్లోనూ అతి ముఖ్యమైనది ఇదే. దీని మూలంగానే సగానికి పైగా మంది పక్షవాతం బారినపడుతున్నారు. అధిక రక్తపోటు మూలంగా రక్తనాళాలు దెబ్బతింటాయి. దీంతో తేలికగా రక్తనాళాలు చిట్లుతుంటాయి. రక్తం గడ్డలు ఏర్పడుతుంటాయి. అధిక రక్తపోటు వల్ల కొందరికి మెదడులో రక్తనాళాలు బలహీనపడి రక్తస్రావం జరగొచ్చు. ఇవన్నీ పక్షవాతం ముప్పును పెంచేవే. కాబట్టి రక్తపోటు 120/80 కన్నా మించకుండా చూసుకోవాలి. అంతకన్నా తక్కువున్నా మంచిదే.

**పొగ అలవాటు**

సిగరెట్లు, బీడీలు, చుట్టల వంటి వాటిల్లోని నికొటిన్, కార్బన్ మోనాక్సైడ్ గుండె రక్తనాళాల వ్యవస్థను దెబ్బతీస్తాయి. పక్షవాతానికి బీజం వేస్తాయి. పొగ అలవాటుకు గర్భనిరోధక మాత్రలు కూడా తోడైతే పక్షవాతం ముప్పు ఇంకాస్త ఎక్కువవుతుంది.

**మధుమేహం**

పక్షవాతం బాధితుల్లో ప్రతి ఐదు మందిలో ఒకరు మధుమేహులే. మిగతావారితో పోలిస్తే మధుమేహంతో బాధపడేవారు పక్షవాతం నుంచి కోలుకోవటమూ కష్టమే. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజు స్థాయులు ఎక్కువగా ఉంటుంటే రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు, మధుమేహంతో బాధపడే చాలామందిలో రక్తపోటు, రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులూ ఎక్కువగానే ఉంటాయి. బరువు కూడా ఎక్కువే. ఇవన్నీ పక్షవాతం ముప్పును పెంచేవే. కాబట్టి రక్తంలో గ్లూకోజు నియంత్రణలో ఉండేలా చూసుకోవటం ఎంతైనా అవసరం.

**ఆహారం**

గది ఉష్ణోగ్రతలో చిక్కబడే కొవ్వులు, నూనెలు (సంతృప్త కొవ్వులు), వనస్పతి వంటి ట్రాన్స్ ఫ్యాట్స్ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగేలా చేస్తాయి. ఉప్పు ఎక్కువగా ఉండే పదార్థాలతోనూ రక్తపోటు పెరుగుతుంది. ఎక్కువ కేలరీలనిచ్చే ఆహారం ఊబకాయానికి దారితీస్తుంది. కాబట్టి ఇలాంటి కొవ్వులు, ఉప్పు, పిండి పదార్థాల విషయంలో జాగ్రత్త అవసరం. శాకాహారం ఎక్కువగా తీసుకోవాలి. రోజుకు ఐదు, అంతకన్నా ఎక్కువసార్లు కూరగాయలు, పండ్లు తినటం మంచిది. ఇది పక్షవాతం నివారణకు తోడ్పడుతుంది.

**వ్యాయామం**

శారీరక శ్రమ, వ్యాయామంతో పక్షవాతం ముప్పు తగ్గుతుంది. అంతేకాదు, పక్షవాతానికి దారితీసే గుండెజబ్బు, ఊబకాయం/అధిక బరువు, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం ముప్పులూ తగ్గుముఖం పడతాయి. రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేసినా పక్షవాతం ముప్పు 25% మేరకు తగ్గుతుంది. వ్యాయామం చేయటానికి సమయం దొరకటం లేదని భావిస్తే ఎక్కువసేపు ఒకేదగ్గర కూర్చోకుండానైనా చూసుకోవాలి.

**ఊబకాయం**

ప్రతి 5 పక్షవాతం కేసుల్లో ఒకరు ఊబకాయం మూలంగానే దీని బారినపడుతున్నారు. అధిక బరువుతో 22% మేరకు, ఊబకాయంతో 64% మేరకు పక్షవాతం ముప్పు పెరుగుతుండటం గమనార్హం. ఎందుకంటే అధిక బరువు, ఊబకాయంతో రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు ముంచుకొచ్చే ప్రమాదముంది. ఇవన్నీ పక్షవాతానికి దారితీసేవే. కాబట్టి బరువు ఎక్కువుంటే వెంటనే తగ్గించుకోవటం ముఖ్యం. కనీసం 5 కిలోల బరువు తగ్గినా గణనీయమైన ప్రభావం కనిపిస్తుంది.

**అధిక కొలెస్ట్రాల్**

చాలావరకు కొలెస్ట్రాల్ కాలేయంలో తయారవుతుంది. ఇది లైపోప్రొటీన్ల ద్వారా రక్తంలో కలిసి ప్రవహిస్తుంటుంది. లైపోప్రొటీన్లు రెండు రకాలు. 1. లో డెన్సిటీ లైపోప్రొటీన్ (ఎల్‌డీఎల్). దీన్నే మనం చెడ్డ కొలెస్ట్రాల్‌గా భావిస్తాం. 2. హై డెన్సిటీ లైపోప్రొటీన్ (హెచ్‌డీఎల్). ఇది మంచి కొలెస్ట్రాల్. చెడ్డ కొలెస్ట్రాల్ స్థాయులు మితిమీరితే రక్తనాళాల లోపల పూడికలకు దారితీస్తుంది. దీంతో పక్షవాతం ముప్పు పెరుగుతుంది. మాంసం, కొవ్వులు తక్కువగా తినటం.. వ్యాయామం చేయటం వంటి జీవనశైలి మార్పులు.. అవసరమైతే మందులు వాడుకోవటం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు.

**రక్తనాళ సమస్యలు**

కొందరికి మెడ వద్ద ధమనిలో పూడికలు ఏర్పడుతుంటాయి (కెరొటిడ్ ఆర్టరీ డిసీజ్). దీంతో రక్తనాళం లోపలి మార్గం సన్నబడి, మెదడుకు రక్త సరఫరా తగ్గుతుంది. పూడికలు రక్తనాళం గోడల నుంచి విడిపోయి రక్తం గడ్డ కట్టొచ్చు. ఇది పక్షవాతానికి దారితీస్తుంది. కొందరికి కాళ్లు, చేతుల నుంచి గుండెకు రక్తాన్ని తీసుకొచ్చే రక్తనాళాల్లోనూ పూడికలు ఏర్పడొచ్చు. ఇవి గలవారికీ కెరొటిడ్ ఆర్టరీ తలెత్తే ముప్పు పెరుగుతుంది.

**గుండె లయ తప్పటం**

గుండె అస్తవ్యస్తంగా కొట్టుకునే సమస్యతో (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) బాధపడేవారికి పక్షవాతం వచ్చే అవకాశం ఐదు రెట్లు ఎక్కువ. ఎందుకంటే గుండె పైగదులు సరిగా పనిచేయకపోతే రక్తం నిల్వ ఉండిపోయి, రక్తం గడ్డలు ఏర్పడతాయి. ఇవి మెదడుకు చేరుకొని పక్షవాతానికి దారితీయొచ్చు. అందువల్ల ఏట్రియల్ ఫిబ్రిలేషన్ గలవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. నిద్రలో శ్వాసకు అడ్డంకి తలెత్తటానికీ (స్లీప్ అప్నియా) గుండె లయ అస్తవ్యస్తం కావటానికీ దగ్గరి సంబంధముంది. ఇవి రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే.

**కుంగుబాటు, ఒత్తిడి**

ప్రతి 6 పక్షవాతం కేసుల్లో ఒకటి మానసిక సమస్యలతో ముడిపడినవే. వీటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది కుంగుబాటు, ఒత్తిడి గురించే. వీటితో పక్షవాతం, స్వల్ప పక్షవాతం (టీఐఏ) తలెత్తే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువ. ముఖ్యంగా మధ్యవయసు, వృద్ధుల్లో ఇలాంటివి ఎక్కువగా కనిపిస్తుంటాయి. కాబట్టి మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు. కుంగుబాటు, ఒత్తిడి లక్షణాలు కనిపిస్తే వెంటనే సైకియాట్రిస్టును సంప్రదించాలి. అవసరమైతే తగు చికిత్స తీసుకోవాలి.

---

## ప్రజల్లో తగ్గుతోన్న కరోనా 'యాంటీ బాడీస్'



ప్రాణాంతక కరోనా వైరస్ బారిన పడిన వారు ప్రాణాలతో బయట పడాలంటే వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొనే 'యాంటీ బాడీస్ (రోగ నిరోధక శక్తి)' శరీరంలో పెంచుకోవడం ఒక్కటే మార్గమని ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్తలు మొదటి నుంచి చెబుతున్న విషయం తెల్సిందే. ఎందుకంటే కరోనా చికిత్సకు సరైన మందు ఇంతవరకు లేకపోవడమే. రోగ నిరోధక శక్తిని పెంచే వ్యాక్సిన్లు కూడా ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో సహజ సిద్ధంగా అంటే ఆరోగ్యకరమై ఆహారంతోపాటు శారీరక వ్యాయామం చేయడం మరో మార్గమని కూడా వైద్యులు సూచిస్తూ వస్తున్నారు. కొందరిలో సహజ సిద్ధంగానే రోగ నిరోధక శక్తి ఉంటుంది. అయితే ఈ రోగ నిరోధక శక్తి బ్రిటీష్ ప్రజల్లో క్రమంగా తగ్గుతూ వస్తోందని తాజాగా నిర్వహించిన పరీక్షల్లో తేటతెల్లం అవడం ఆందోళనకరమైన విషయం. కరోనా వైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరగుతున్న నేపథ్యంలో రోగ నిరోధక శక్తి కూడా ప్రజల్లో అదే శాతంలో లేదా అంతకన్నా ఎక్కువ మందిలో పెరగుతూ రావాలి. కానీ అందుకు విరుద్ధంగా తగ్గడం బ్రిటీష్ శాస్త్రవేత్తలకు అంతుపట్టకుండా ఉంది. కరోనా వైరస్‌ను ఎదుర్కొనే యాంటీ బాడీస్‌కు సంబంధించి గత జూన్ నెలలో నిర్వహించిన పరీక్షల్లో బ్రిటన్ జనాభాలో ఆరు శాతం జనాభాలో యాంటీ బాడీస్ ఉన్నట్లు తేలింది. సెప్టెంబర్ నెల నాటికి యాంటీ బాడీస్ కలిగిన వారి సంఖ్య 4.4 శాతానికి పడిపోయిందని తేలింది. దేశంలోని మొత్తం జనాభాకుగాను దేశ నలుమూలల నుంచి 3,65,000 మంది శాంపిళ్లను సేకరించడం ద్వారా 'రియాక్ట్ 2' పేరిట పరిశోధకులు జరిపిన అధ్యయనంలో వెల్లడయింది. ప్రజల్లో యాంటీ బాడీస్ తగ్గిపోవడం అంటే వారిలో కరోనా వైరస్‌ను ఎదుర్కొనే శక్తి తగ్గిపోవడం కనుక ప్రజలు ఈ విషయంలో ఆందోళన చెందడం సహజమే.

కొన్ని సందర్భాంలో ప్రజల్లో యాంటీ బాడీస్ పడి పోవడం కూడా సాధారణమేనని, మెమోరీ సెల్స్‌గా పిలిచే బీ సెల్స్ పడి పోకూడదని, తాము జరిపిన పరిశోధనల్లో బీ సెల్స్ పడిపోయాయా లేదా అన్న అంశాన్ని పరిశోధించలేదని, ఈ కారణంగా యాండీ బాడీస్ పడి పోవడం పట్ల అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు.

వ్యాక్సిన్ల వల్ల కూడా యాండీ బాడీస్ పెరగుతాయని వారు చెప్పారు.

---

## ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!

మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..



**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

---

# ఇంటి వైద్యానికి జై!



కొవిడ్-19 కొత్త పాఠాలు నేర్పింది. వైద్యం తీరుతెన్నులను గణనీయంగా మార్చేసింది. అత్యవసరమైతే తప్ప ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో టెలీ మెడిసిన్‌కు ఎనలేని ప్రాధాన్యం పెరిగింది. ఫోన్, వాట్సాప్, వెబ్‌సైట్ల ద్వారానే డాక్టర్లను సంప్రదించటం పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో మన గురించి డాక్టర్లకు కచ్చితమైన సమాచారం అందించేదెలా? ఈ విషయంలో క్లినిక్‌లలో తరచూ వాడే కొన్ని పరికరాలను ఇంట్లో ఉంచుకోవటం ఎంతగానో మేలు చేస్తుంది. డాక్టర్లు అడిగే విషయాల గురించి వెంటనే వివరించటానికి.. సమస్య మామూలుదా? అత్యవసరమైందా? అనేది తేల్చుకోవటానికిది ఉపయోగపడుతుంది.

**థర్మామీటర్:** ప్రస్తుతం డాక్టర్లంతా ముందుగా అడిగేది జ్వరం గురించే. దీన్ని తెలుసుకోవటానికి థర్మామీటరు తప్పనిసరి. కాబట్టి ఇంట్లో పాదరస రహిత థర్మామీటర్ (డిజిటల్ థర్మామీటర్) ఉంచుకోవటం మంచిది. దీన్ని ఉపయోగించటం తేలిక. శరీర ఉష్ణోగ్రతను బట్టి డాక్టర్లు రకరకాల జబ్బులను అంచనా వేస్తారు. ఈ రోజుల్లో జ్వరం 100 డిగ్రీల సెల్షియస్ కన్నా తక్కువుంటే కొవిడ్‌గా, 101 కన్నా ఎక్కువుంటే ఇతరత్రా వైరల్ ఇన్‌ఫెక్షన్లుగా భావించొచ్చు. జ్వరం దశ దశలుగా ఎక్కువవుతూ వస్తుంటే టైఫాయిడ్‌గా, సాయంత్రం పూట జ్వరం వస్తుంటే క్షయగా, ఉష్ణోగ్రత 104 కన్నా ఎక్కువుంటే మలేరియాగా.. ఇలా ఒక అంచనాకు రావటానికి వీలుంటుంది.

**బరువు యంత్రం:** నాణ్యమైన బరువు తూచే పరికరం కూడా ముఖ్యమే. స్ప్రింగుతో కూడిన దాని కన్నా ఎలక్ట్రానిక్ పరికరమైతే మేలు. దీంతో ఎప్పటికప్పుడు బరువు పెరగటం, తగ్గటం తెలుసుకోవచ్చు. గుండె, కిడ్నీ, కాలేయ సమస్యలు గలవారిలో ఒంట్లో నీరు నిల్వ ఉండిపోతుంటుంది. ఇది బరువులో ప్రతిఫలిస్తుంది. దీని ద్వారా మందులు పనిచేస్తున్నాయా? మోతాదు పెంచాల్సి ఉంటుందా? అనేవి తెలుసుకోవచ్చు.

**గ్లూకోమీటరు:** ఇటీవలి కాలంలో ఇది ఇంటింటి పరికరంగా మారిపోయింది. భోజనానికి ముందూ తర్వాతా రక్తంలో గ్లూకోజు మోతాదులు తెలుసుకోవటాకిది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్సులిన్ తీసుకునేవారు ఎప్పటికప్పుడు గ్లూకోజు మోతాదులు తెలుసుకోవటానికి, గ్లూకోజు మోతాదు బాగా పడిపోయిందనే అనుమానం వచ్చినప్పుడు వెంటనే పరీక్షించుకోవటానికి ఉపయోగపడుతుంది. ఇలా ఎవరికివారు ఇన్సులిన్ మోతాదు మార్చుకోవచ్చు. లేదూ డాక్టర్‌ను సంప్రదించి సలహా తీసుకోవచ్చు. కొవిడ్ దుష్ప్రభావాలకూ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటున్న తరుణంలో గ్లూకోమీటరు ఇంట్లో ఉండటం తప్పనిసరి అవుతోంది.

**రక్తపోటు పరికరం:** జబ్బులు ఏవైనా డాక్టర్లు విధిగా రక్తపోటు పరీక్షిస్తుంటారు. ఆసుపత్రులకు వెళ్లలేని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంట్లో ఒక బీపీ పరికరం ఉంచుకోవటం ఎంతైనా మంచిది. ఇప్పుడు పాదరస రహిత, స్టెతస్కోప్ అవసరం లేని ఎలక్ట్రానిక్ బీపీ పరికరాలు బాగానే అందుబాటులో ఉన్నాయి. వీటితో ఇంట్లోనే రక్తపోటును తేలికగా పరీక్షించుకోవచ్చు. దీన్ని బట్టి రక్తపోటు తీరుతెన్నులను తెలుసుకోవచ్చు. అవసరమైతే డాక్టర్లు మందుల మోతాదు పెంచటం, తగ్గించటం చేస్తారు.

**పీక్ ఫ్లో మీటర్:** ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలిపే పరికరమిది. గట్టిగా శ్వాస తీసుకొని ఒక్కసారిగా ఇందులోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో అత్యధిక నిశ్వాస ప్రవాహ వేగం బయటపడుతుంది. ఆస్థమా వంటి ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సమస్యలు గలవారికిది బాగా ఉపయోగపడుతుంది. మందుల మోతాదు పెంచినా నిశ్వాస వేగం పెరగకపోతే ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుంది. ఇలా అత్యవసర పరిస్థితిని ముందుగానే పసిగట్టటానికి వీలుంటుంది.

**చిన్న టార్చిలైటు:** నోట్లో నాలుక, అంగిలి, కొండ నాలుక వరకు అన్ని భాగాలను దీంతో స్పష్టంగా చూడొచ్చు. ఆన్‌లైన్ ద్వారా డాక్టరుకు చూపించొచ్చు. రక్తహీనతలో నాలుక పాలిపోతుంది. తీవ్ర బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లలో నోరంతా ఎర్రగా అయిపోతుంది. ఇలా రకరకాల జబ్బులను తెలుసుకోవటాకిది ఉపయోగపడుతుంది.

**భూతద్దం:** చర్మ సమస్యలను, చర్మం మీద తలెత్తే మార్పులను స్పష్టంగా గుర్తించటానికిది అవసరం. చర్మం మీద మచ్చల రంగు, వాటి అంచులు, అంచుల మీది బొడిపెల ఆధారంగా బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను గుర్తించొచ్చు. పైకి కనిపించకుండా ఉండిపోయే ఇతరత్రా జబ్బులనూ చర్మం మీద తలెత్తే మార్పులతో పసిగట్టొచ్చు. భూతద్దంతో డాక్టర్‌కు చూపించటం కష్టమనుకుంటే ఫోన్ ద్వారా ఫోటో తీసి, పెద్దదిగా చేసి పంపొచ్చు.

**స్టెతస్కోప్:** డాక్టర్ అనగానే గుర్తొచ్చేది ఇదే. దీంతో గుండె ఎలా కొట్టుకుంటోంది? శ్వాస తీసుకుంటున్నప్పుడు ఎలాంటి చప్పుడు వస్తోంది? అనేది తెలుసుకోవచ్చు. గుండె లయలో తేడాలు గుర్తిస్తే వెంటనే డాక్టర్ల దృష్టికి తీసుకురావొచ్చు. స్టెతస్కోప్‌తో వృద్ధుల్లో వినికిడి లోపాన్నీ తెలుసుకోవచ్చు. స్టెతస్కోప్ చెవులకు తగిలించినా చప్పుడును గుర్తించలేకపోతే వినికిడి లోపం ఉందనే అనుకోవచ్చు.

**కొలత టేపు:** ఇది దాదాపు అందరి ఇళ్లలోనూ ఉండేదే. దీంతో ఎత్తును కొలుచుకొని, ఎత్తుకు తగిన బరువు ఉన్నారో లేదో తెలుసుకోవచ్చు. తుంటి, నడుం చుట్టుకొలతల మధ్య నిష్పత్తిని లెక్కించటానికీ అవసరమవుతుంది. గుండె, కిడ్నీ, కాలేయ సమస్యలు గలవారు తరచూ నడుం చుట్టు కొలతను చూసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా డాక్టర్లు ఒంట్లో నీరు నిల్వ ఉండిపోతుండటాన్ని అంచనా వేస్తారు. శ్వాస సమస్యలు గలవారు ఊపిరి తీసుకున్నప్పుడు ఛాతీ విస్తరించే కొలతను బట్టి ఊపిరితిత్తుల సామర్థ్యాన్నీ అంచనా వేస్తారు.

**పల్స్ ఆక్సీమీటర్:** కొవిడ్ విజృంభణతో ఉన్నట్టుండిది అత్యవసర పరికరంగా మారిపోయింది. దీంతో రక్తంలో ఆక్సిజన్ మోతాదులతో పాటు గుండె వేగమూ తెలుస్తుంది. ఆక్సిజన్ 95 కన్నా తగ్గటం ప్రమాదకరం. ఇలాంటివారు ఆయాసం లేకపోయినా ఆసుపత్రిలో చేరటం అత్యవసరం. ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎప్పటికప్పుడు పసిగట్టటానికి పల్స్ ఆక్సీమీటర్ తోడ్పడుతుంది. ఆక్సిజన్ 95 కన్నా ఎక్కువుంటే ఇంట్లోనే ఉండి చికిత్స తీసుకోవచ్చు. అలాగే ఆరు నిమిషాల సేపు నడిచిన తర్వాత రక్తంలో ఆక్సిజన్ మోతాదులు పడిపోతుంటే కూడా అప్రమత్తం కావొచ్చు. ఇలా అత్యవసర పరిస్థితిని తెలుసుకోవటానికి వీలుండటం వల్ల దీంతో ఒక రకమైన ధైర్యం కూడా వస్తోంది. ఆస్థమా, సీవోపీడీ, ఎంఫెసీమా వంటి శ్వాస సమస్యలు.. అలాగే గుండె జబ్బులు గలవారికీ ఉపయోగపడుతుంది.

# విశాఖలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఘనస్వాగతం





విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ,డి సి పి ఆనంద్ రెడ్డి , ఎయిర్పోర్ట్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారామ్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి తోపాటు మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ విచ్చేశారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుండి పట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనుటకు 3గంటల 35 నిమిషాలకి హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లారు.







## అన్ని పోలీసు జిల్లాల్లో డ్రోన్ నిఘా వ్యవస్థ.. అమలు చేసిన తొలి రాష్ట్రం కేరళ

తిరువనంతపురం: దేశంలోనే తొలిసారిగా కేరళలోని అన్ని పోలీసు జిల్లాల్లో డ్రోన్ నిఘా వ్యవస్థను ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 20 పోలీసు జిల్లాలకు ఒక్కో డ్రోన్‌ను అందించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన డ్రోన్ పైలెట్‌లకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. దేశీయంగా అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ సాఫ్ట్‌వేర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పోలీసు బలగాల ఆధునీకరణలో కేరళ ముందంజలో ఉందన్నారు. నేటి సమాజంలో డ్రోన్ల వినియోగం పెరిగినందున యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేయడం ముఖ్యమన్నారు. శిక్షణ పొందిన డ్రోన్ పైలట్‌లు తాము నేర్చుకున్న వాటిని తమ సహోద్యోగులకు కూడా నేర్పించాలని సూచించారు. డ్రోన్ ఆపరేషన్‌పై ప్రత్యేక శిక్షణ కోసం 25 మంది పోలీసు సిబ్బందిని మద్రాసులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి పంపారు. మరో 20 మందికి కేరళలోని డ్రోన్ ల్యాబ్‌లో ప్రాథమిక శిక్షణ ఇచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం, విపత్తు నిర్వహణ సమయంలో ఈ డ్రోన్‌లను వినియోగిస్తామని సైబర్‌డోమ్ నోడల్ అధికారి, ఐజీ ప్రకాష్ తెలిపారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన ఇంజినీరింగ్ కళాసలలకు సంబంధించిన అచివర్స్ డె మరియు తల్లితండ్రుల సన్మాన కార్యక్రమం విజయవంతం అయిన సందర్భంగా ఏయు ఇంజినీరింగ్ మరియు ఏయు మహిళా ఇంజినీరింగ్ కళాసలలకు సంబంధించిన సిబ్బంది మరియు సహాయక వాలింటిర్లను ఏయు విసి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి కెమికల్ ఇంజినీరింగ్ విభాగం లొ ఏర్పాటు చెసిన కార్యక్రమంలో అభినందించారు. ఆందరి కృషితొనే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందని విసి ప్రసాదరెడ్డి అన్నారు. ఈ కర్యక్రమంలొ రెక్టార్ ఆచార్య కె.సమతా, ఏయు ఇంజినీరింగ్ కళాసలల ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభుషణ రావు, ఆచార్య ఎస్.కె.భట్టీ, మరియు ఆచార్య టి.శొభశ్రి, ఆచార్య పాల్ డగ్లస్ అదేవిధంగా పలువురు విభాగదిపతులు, డీన్ లు, పలువురు అధికారులు తదితరులు ఈ కర్యక్రమంలొ పాల్గొన్నరు

## అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ కట్టా జనార్దనరావు



సింహాచలం, (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర సమాచార కమిషనర్, A.P. సమాచార కమిష శ్రీ కట్టా జనార్దనరావు వారి కుటుంబ సభ్యులు గురువారము దేవస్థానాన్ని సందర్శించారు వీరికి ఆలయ అధికారులు సహాయ కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ కనకరాజు పి ఆర్ ఓ నాయుడు సాదర స్వాగతం పలికారు తదుపరి స్వామి వారి దర్శనము కప్పస్తంభం ఆలింగనము అనంతరము వేద పండితులు వేద ఆశీర్వచనముస్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

## భారత ఐటి రంగ ప్రగతిలో నాస్కామ్ కీలక పాత్ర

### గీతంలో నాస్కామ్ సహ వ్యవస్థాపకుడు హరీష్ మెహతా



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గడిచిన 30 సంవత్సరాలలో దేశంలోని ఐటి రంగాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రగతి పథంలో నడిపించడంలో నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్) కీలక పాత్ర పోషించిందని ముఖ్యంగా ప్రభుత్వానికి, ఐటి రంగానికి మధ్య విధాన నిర్ణయాలు తీసుకోవడంలో వారధిగా నిలిచిందని నాస్కామ్ సహ వ్యవస్థాపకుడు హరీష్ మెహతా పేర్కొన్నారు. నేషనల్ టెక్నాలజీ డే సందర్భంగా గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. ఐటి రంగం ప్రగతిని ముందుగానే ఊహించిన ఘనత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు. దేశంలోని 20 రాష్ట్రాలకు ఐటి డ్రాఫ్ట్ పాలసీలను నాస్కామ్ రూపొందించిందని, ఐటి రంగం ప్రయోజనాలపై దశాబ్దాల క్రిందటే ప్రభుత్వాలకు నాస్కామ్ వివరించిందని ఆయన తెలిపారు. నాస్కామ్ తరహాలో చైనా సహ ఇతర దేశాలు ప్రత్యేక వ్యవస్థలను రూపొందించుకునే ప్రయత్నం చేసినా అంతగా విజయం సాధించలేదన్నారు. నేటికి భారత దేశం ప్రపంచం దృష్టిలో ప్రతిభ గల మానవ వనరుల కేంద్రంగా తన ముద్రను కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. ఇతర దేశాల ఆర్థిక సంక్షోభ ప్రభావం భారత ఐటి రంగం పై పెద్దగా ఉండబోదని ఐతి కృత్రిమ మేధ వంటి నూతన టెక్నాలజీలపై దేశ మానవ వనరులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. దేశంలో స్టార్టప్ సంస్కృతి పెరుగుతోందని ఇది మరింతగా వృద్ధి చెందాలంటే స్వయం నియంత్రణ వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని దీనిపై ఇప్పటికే నాస్కామ్ కార్పోరేట్ గవర్నెన్స్ నిభందనలను రూపొందించిందని వెల్లడించారు. ఛాట్ జిపిటి వంటివి భారత దేశంలో విప్లవాత్మక మార్పులకు దారితీయగలవని అన్నారు.

ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం నాస్కామ్ సహ వ్యవస్థాపకుడు హరీష్ మెహతాను సన్మానించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రిసెర్చి విభాగం డైరక్టర్ డాక్టర్ రాజాఫణిపప్పు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్టు అథారిటీకి సాగర్ శ్రేష్ట సమ్మాన్ పురస్కారం

**- న్యూఢిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న పోర్ట్ చైర్మన్ డా మధేయాన్ అంగముత్తు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మేజర్ పోర్టులలో వివిధ రకాల నిర్వహణా సూచీలలో అసాధారణమైన పనితీరు కనబరిచినందుకు ఏటా ఇచ్చే సాగర్ శ్రేష్ట సమ్మాన్ పురస్కారం 2022-2023 ఏడాదికి గాను విశాఖపట్నం పోర్టు అథారిటీకి లభించింది. న్యూ ఢిల్లీలో జరిగిన హరిత్ సాగర్ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర పోర్టులు షిప్పింగ్ మరియు జలరవాణా శాఖా మంత్రి శర్బానంద్ సోనోవాల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని విశాఖపట్నం పోర్టు చైర్మన్ డా మధేయాన్ అంగముత్తు స్వీకరించారు.

ఇదే కార్యక్రమంలో జీరో కార్బన్ ఎమిషన్ గోల్ సాధించేందుకు పాటించాల్సిన మార్గదర్శకాలను కేంద్ర మంత్రి విడుదల చేశారు. ప్రకృతితో మమేకమై పని చేసేందుకు పోర్టు అభివృద్దిలో పర్యావరణ సమతుల్యత, కార్యనిర్వహణ, నిర్వహణ వంటి అంశాలు హరిత సాగర్ ప్రాజెక్టు మార్గదర్శకాలలో ఉన్నాయి. పోర్టు నిర్వహణలో క్లీన్ లేదా గ్రీన్ ఎనర్జీ వినియోగం, పర్యావరణ సహిత ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మెథనాల్ లేక ఎథనాల్ ల వినియోగం అవశ్యకతను హరిత సాగర్ ఉద్ఘాటిస్తోంది.నిర్ణీత గడువులోగా కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన పంచామృత్ కార్యక్రమంలో ఇది ఒక భాగం.ఈ కార్యక్రమంలో పోర్టు సహాయ మంత్రి శ్రీపాద వై నాయక్, షిప్పింగ్ సెక్రెటరి సుధాన్ష్ పంత్, ఐఎఎస్ లు పాల్గొన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పిడికి రాజన్న దొర




విశాఖపట్నం(విజయభాను న్యూస్) : గిరిజనులకు ఏ సమస్య వచ్చిన ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పిడికి రాజన్న దొర స్పష్టం చేశారు. గురువారం నగరంలోని దసపల్లా హోటల్లో జరిగిన గిరిజన సహకార సంస్థ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంస్థ నూతన ఉత్పత్తులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తాను జిసిసి కుటుంబ సభ్యుడిగా ఇక్కడికి వచ్చానన్నారు. అటవీ ప్రాంతంలో పనిచేసిన అనుభవం, తాను గిరిజన శాఖ మంత్రిగా అయినప్పుడు ఉపయోగపడిందన్నారు. గిరిజనుల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం 1956లో భారతదేశంలోనే తొలిసారిగా గిరిజనుల కోసం ఏర్పడిన సంస్థ జిసిసి అని తెలిపారు. గిరిజనుల ఉత్పత్తులకు జిసిసి ధరపెట్టిన తర్వాత, వారికి ఎంతో మేలు జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయాములో సుమారు 2500 మందికి గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. జీసిసిలో సుమారు 430 మంది గిరిజనులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇంకా సుమారుగా 600 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అంచెలంచెలుగా అవి కూడా పూర్తి చేస్తామన్నారు. వన మూలికల ద్వారా కొత్త ఉత్పత్తులను రూపొందించి, జిసిసిని ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. జీసీసీ గిరిజన సహకార సంస్థ కాదని, ఆన్లైన్ వచ్చాక బ్రాండ్ గా ఏర్పడిందన్నారు. ఆన్లైన్ సర్వీస్ ద్వారా గిరిజన ఉత్పత్తులకు నేడు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది అన్నారు. తాను కరోనా సమయంలో జీసీసీ తయారుచేసిన సబ్బులు, కుంకుడుకాయ షాంపూలు, తదితర వాటిని వాడనన్నారు. గిరిజనుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. జిసిసి చైర్మన్ శోభాస్వాతి రాణి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ బి మాధవి, జిల్లాపరిషత్ ఛైర్మన్ జల్లి సుభద్ర, ఎమ్మెల్యేలు కళావతి, కె భాగ్యలక్ష్మీ, శెట్టి పాల్గుణ, ఏపీ ట్రెకర్ చైర్మన్ ఎస్ బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నగరంలోని పోతినమల్లయ్య పాలెం, ఏడిసిఏ క్రికెట్ స్టేడియం, అపోలో హాస్పిటల్, ఎంవిపి కోలనీ లోని స్పోర్ట్స్ ఎరేనా ఇండోర్ స్టేడియం, సీ-హ్యారియర్ మ్యూజియం తదితర ప్రాంతాలలో గురువారం ఉదయం అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పారిశుధ్య పనులతో పాటు, ఇతర ఇంజినీరింగ్ పనులను పరిశీలించామని విద్యుత్, గ్రీనరీ, పారిశుధ్యంలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com